నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°

నాగర్‌కర్నూల్

శుక్రవారం 5, జనవరి 2018 | ntnews.com | ntngkl.com | పేజీలు : 16

- ఊళ్ల నిండా ఉపాధి
- సాగునీరు తెచ్చిన భారీ మార్పు
- యాసంగిలో నిండుగా చెరువులు, కుంటలు
- స్వరాష్ట్రంలో తొలిసారి పొలాలకు మళ్లిన కృష్ణమ్మ
- పచ్చటి పొలాలతో కళ కళ లాడుతున్న గ్రామాలు
- పంట చేలమీద కొంగల గుంపుల సవ్వళ్లు
- హరిత విప్లవానికి కేరాఫ్‌గా నిలిచిన ‘ఉప్పునుంతల’
- ఎంజీకేఎల్ఐ నీళ్లతో నిండిన 34 చెరువులు
- సంతోషంగా సాగు పనుల్లో రైతులు

సెంటర్ స్ప్రెడ్ లో..

లొట్టపీసుచెట్లు, కంపతారు చెట్లతో నిండి కరువు కాటకాలను గుర్తు చేసిన చెరువులు ఇప్పుడు మురిసిపోతున్నాయి.. నీళ్లు లేక, పంట పండకా, చేతినిండా పని దొరకక, వలస పోయిన కుటుంబాలు తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నాయి.. మూగబోయిన పక్షుల రాగాలు.. చెరువు గట్లు, పంట పొలాల్లో కొంగల గుంపులు బారులు తిరిగి చేలను చేరుకుంటున్నాయి. భూగర్భ జలం తగ్గిపోయి కనీసం తాగేందుకు నీళ్లు దొరకక ఇబ్బందులు పడ్డ అచ్చంపేట నియోజకవర్గాన్ని కృష్ణమ్మ ముద్దాడింది. సాగు నీళ్లు లేక నోళ్లు తెరచి బీడువారిన పొలాల్లో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. ఉప్పునుంతల, బల్మూరు, లింగాల, వంగూరు మండలాలకు ఎంజీకేఎల్ఐ కాలువల ద్వారా నీరు చేరడంతో అన్నదాతలు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. అసలు చెరువులు, కుంటలు నిండని దుస్థితి నుంచి కాలువల వెంట నీరు పారుతున్న మార్పులను చూసి ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- అచ్చంపేట, నమస్తే తెలంగాణ

యాసంగిలో గిన్ని నీళ్లు సూడలేదు

నాకు 65ఏళ్లు ఉంటాయి. యాసంగిలో ఎప్పుడూ గిన్ని నీళ్లు సూడలేదు. యాసంగిలో చెరువు నిండినట్లు తెలియదు. మా ఊరి చెరువును కాలువ ద్వారా నింపారు. వానకాలంలో చుక్కనీరు రాలేదు. కాని ఇప్పుడు నిండి అలుగుకు వచ్చింది. చెరువు నీళ్లకు కింద ఉన్న బావులు, బోర్లలో ఊటపట్టింది. బావులు, బోర్ల కింద వరి వేస్తున్నాము. కరెంటు కూడా మంచిగా ఉంది. ఇదంతా తెలంగాణ ప్రభుత్వం పుణ్యమే..

– రాములమ్మ, మహిళ, సదగోడు





ఉప్పునుంతల మండలం సదగోడులో వరినాట్లు వేస్తున్న కూలీలు

కరువు నేలను.. ముద్దాడిన కృష్ణమ్మ



పరీక్షలకు విద్యార్థులను.. సిద్ధం చేయండి

- జీహెచ్‌ఎంల సమావేశంలో కలెక్టర్ శ్రీధర్



6

అంకితభావంతో.. పనిచేయండి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

14

టీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- తాడూరులో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సమక్షంలో 200 మంది చేరిక
- హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ కశిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన చారగొండ, వెల్దండ, మాడ్గుల నాయకులు

16



తాడూరు: పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

ఎంజీకేఎల్ఐ ద్వారా.. మార్చి వరకు నీటి విడుదల

- మూడో లిఫ్టు నుంచి లక్ష ఎకరాలకు నీళ్లు అందించాలి
- బ్రాంచి కాలువ బ్యాంకింగ్ ఎత్తు పెంచాలి
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్ఈ భద్రయ్యను ఆదేశించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- రైతుల విజ్ఞప్తి మేరకు ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువ నుంచి నీటి విడుదల

16

ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా మార్చి నెలాఖరు వరకు సాగు నీటి సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని, రైతులు ఎలాంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కోడేరు మండల పరిధిలోని పసుపుల గ్రామ శివారులో ఉన్న ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పాన్‌గల్ మండలానికి నీళ్లు సక్రమంగా రావటం లేదని చేసిన రైతు విజ్ఞప్తి మేరకు మంత్రి స్పందించి బ్రాంచి కాలువ గేట్లను పైకి ఎత్తించారు.

- కోడేరు



ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువ నుంచి నీటిని విడుదలచేయిస్తున్న మంత్రి జూపల్లి

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood


A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc
4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- ఐతోల్‌లో స్వర్గీయ సింగిరెడ్డి పర్వత్‌రెడ్డి స్మారకార్థం క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

తాడూరు : క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఐతోల్ గ్రామంలో ని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ సింగిరెడ్డి పర్వత్‌రెడ్డి స్మారకార్థం మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్వత్‌రెడ్డి జ్ఞాపకార్థం ఐతోల్ గ్రామంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించినందుకు ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా రూ.2కోట్లతో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే జూన్ నుంచి ఈ భవనంలో విధులు నిర్వహించే విధంగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తన సంపాదనలో ఎంతో కొంత పేదలకు ఆర్థిక పరంగా సాయ పడితే అది ఎంతో పుణ్యం వస్తుందన్నారు. గ్రామంలో ఎల్‌ఈడీ లైట్లతో పాటు డ్రైనేజీ సౌకర్యానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎండబెట్ల నుంచి జడ్చర్లకు వెళ్లే బీటీరోడ్డును రూ.69కోట్లతో మంజూరు చేయించడం జరిగిందని, మార్చి 31వరకు దీని నిర్మాణం పూర్తి చేయిస్తానన్నారు. 30ఏళ్లలో జరగని అభివృద్ధి మూడు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. రెండు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజున బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మర్రిని డాక్టర్.జయంత్‌రెడ్డి, నర్సింహారెడ్డిలు శాలువా కప్పి సన్మానించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గదులు సరిపోవడం లేదని అదనపు గదులు మంజూరు చేయించాలని ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి ఎమెల్యేను కోరగా వెంటనే స్పందించి అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను బట్టి ఉపాధ్యాయులను నియమించే దిశగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధారాణి, జడ్పీటీసీ మణెమ్మ, మండలాధ్యక్షుడు యార రమేష్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రేణమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు అనంతగౌడ్, భీంరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, పర్వతాలు, మశన్న, లక్ష్మారెడ్డి, యార కృష్ణయ్య, హెచ్‌ఎం పర్వత్‌రెడ్డి ఉన్నారు.


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

సంస్కృతి పరిరక్షణకే.. ముగ్గుల పోటీలు

- ఎంజేఆర్ ట్రస్ట్ డైరక్టర్ మర్రి జమున
- పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు ప్రారంభం


తిమ్మాజిపేట : ముగ్గులు వేస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట : మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ డైరక్టర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మ ర్రి జమున తెలిపారు. ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను ఆమె స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇప్పలపల్లి, తిమ్మాజిపేట, గుమ్మకొండ గ్రామాల్లో ప రిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా తాము సంపాదనలో కొంత మొత్తం ఖర్చు చేస్తున్నామన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. గతంలో తాగునీటి కోసం బోర్లు వేయించామని, వివాహాలకు ఆర్థిక స హాయం అందించామని, సామూహిక వి వాహాలు, నిరుద్యోగల కోసం పోలీస్, ఇతర ఉద్యోగాల కోసం శిక్షణ కార్యక్రమా లు చేపడుతున్నట్లు వివరించారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు పరిరక్షించేందుకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోటీల విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. అంతకుముందు ముగ్గుల పోటీలను టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత జక్కా రఘునందర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయలక్ష్మి, జడ్పీటీసీ గొర్ల సువర్ణ, సర్పంచ్‌లు కవిత, అనిత, సుమలత, వైస్ ఎంపీపీ శ్రావణి, కో అప్షన్ సభ్యుడు ఆయుబ్‌ఖా న్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోగు ప్రదీప్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, పాండురంగారెడ్డి, ఆబ్దుల్‌అలీ, వ హీద్, సత్యంయాదవ్, జైపాల్‌రెడ్డి, శ్యాం యాదవ్, గోపి, వెంకటేష్ పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే..

బిజినేపల్లి : మహిళల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతిమణి మర్రి జమున అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మహిళలకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం కోసమే ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 10న మండలస్థాయిలో ముగ్గుల పోటిలు ఉంటాయని, జనవరి 12న తాలూకా స్థాయిలో కూడా ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద అనూషకు రూ.వెయ్యి, రెండవ బహుమతి కింద రూ.750లు, మూడవ బహుమతి కింద రూ.500లు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతి కింద టీఆర్‌ఎస్ నాయకులు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్మయ్య, తిమ్మాజిపేట ఎంపీపీ జయలక్ష్మి, తిరుపతిరెడ్డి, సర్పంచ్ సుమలత, ఎంపీటీసీ సరస్వతమ్మ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, వెంకట్రాంరెడ్డి, రామకృష్ణ, నర్సింహస్వామి, బ్రహ్మాచారి, వెంకటస్వామిలు ఉన్నారు.


బిజినేపల్లి : విజేతలకు బహుమతులు అందజేస్తున్న మర్రి జమున

ఎంప్లాయిమెంట్ సేవలు వినియోగించుకోవాలి

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లాలోని నిరుద్యోగ యువకులు ఆన్‌లైన్ ద్వారా ఎంప్లాయిమెంట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతల నమోదు మొదలగు సేవలు ఆన్‌లైన్ లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి ఒకటవ తేదీ నుంచి WWW.employment.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. మిగతా వివరాలకు 7997973305, 7997973359 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లాలోని తొమ్మిది, పదో తరగతి చదువుతున్న బీసీ విద్యార్థినీ, విద్యార్థులు 2017-18 విద్యా సంవత్సరానికి గానూ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలని బీసీ అభివృద్ధి అధికారి శ్రీరాములు ఒక ప్రకటనలో కోరారు. స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించినట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ http:/telanganaepass.cgg.gov.in ద్వారా స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



ఉప్పునుంతల : ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న త్రీఆర్స్ రాష్ట్ర పరిశీలనా అధికారి



లింగాల : ఉపాధ్యాయులతో సమావేశమైన మానిటరింగ్ అధికారి

విద్యార్థుల్లో సృజనాత్మకతను.. పెంపొందించాలి

ఉప్పునుంతల : నిరంతర అభ్యసన ప్రక్రియ (సీసీఈ) విధానం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించాఐలని త్రీఆర్స్ రాష్ట్ర పరిశీలకుడు వేణుగోపాల్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన త్రీఆర్స్ విధానం అమలు, ప్రగతి శీలనలో భాగంగా రాష్ట్ర పరిశీలనాఅధికారి వేణుగోపాల్, సహాయకులు కంసానిపల్లి జీహెచ్‌ఎం మురళి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిరంతర అభ్యసన ప్రక్రియ పెంచాలని, చదవడం, రాయడం, లెక్కించడం లాంటి కనీస సామర్థ్యాలపై నిరంతర మూల్యాంకనం చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలపై శ్రద్ధ వహించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, కమలాకర్, సతీష్‌కుమార్, శ్రీనివాసమూర్తి, శేఖర్‌రెడ్డి, దశరథం, అనురాధ, కృష్ణయ్య, సత్యనారాయణ, అనిత, అజీం పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి

లింగాల : ప్రభుత్వ పాఠశాలలో విద్యాప్రమాణాలను పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని రాష్ట్ర స్థాయి మానిటరింగ్ బృంద సభ్యులు ఫజియోద్దీన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై త్రీఆర్స్ ఫలితాలు, సీసీఈ విధానం, స్కూల్ బ్యాగ్ బరువు వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థుల స్థాయి ప్రమానాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలను అమలు పరుస్తూ విద్యార్థులు చదువులో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, పాండు, శ్రీనువాసులు పాల్గొన్నారు.

నేడు చిట్లంకుటకు ఎమ్మెల్యే గువ్వల రాక

పదర : నేడు చిట్లంకుంటకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు రానున్నట్లు మండలాధికారి అనీల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

బల్మూరు : మండలంలోని గట్టుతుమ్మెన్, ఇప్పకుంట గ్రామాల్లో రెండోరోజు ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగంగా విద్యార్థులు స్వచ్ఛభారత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పిచ్చిమొక్కలను తొలగించి గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీవోలు భాస్కర్, రవీందర్, మల్లేష్, శ్రీనివాస్ ఉన్నారు.

'గుంతలు పూడ్చాలి'

అమ్రాబాద్ : మిషన్‌భగీరథ నీటి కోసం రైతుల పొలాల గుండా తీసిన గుంతలు వెంటనే పూడ్చాలని కాంగ్రెస్ కిసాన్ రైతు మండలాధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి కోరారు. గురువారం మండలకేంద్రంలో చైతన్య రైతుమిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పలు రహదారుల పక్కన రైతుల పొలాల్లో ఈ గుంతలు తీయడంతో రైతులకు త్రీ ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే వీటిని పూడ్చేల చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షుడు పర్వతాలు, ప్రధానకార్యదర్శి తిరుపతయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

అంధత్వాన్ని జయించిన బ్రెయిలీ లిపి

- అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం
- ఘనంగా బ్రెయిలీ జయంతి



అంధ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నేతలు, సిబ్బంది

అచ్చంపేట టౌన్ : అద్దంలో తన రూపమెలా ఉంటుందో చూడలేని అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది లూయిస్ బ్రెయిలీ లిపి అని, లిపి వల్ల ఎందరో అంధులు వివిధ విభాగాల్లో రాణిస్తున్నారని అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం అన్నారు. అందుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం పట్టణంలోని టంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా చైర్మన్ తులసీరాం, వైస్ చైర్మన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గణేష్ ఆధ్వర్యంలో బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంధత్వాన్ని జయించి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మధు, అలివేలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్‌షాపుల తనిఖీ



రేషన్ షాపులో బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

అచ్చంపేట టౌన్ : అచ్చంపేట పట్టణంలోని రేషన్‌షాపులను తహసీల్దార్ పాండు గురువారం పరిశీలించి మండలంలోని రేషన్‌షాపుల్లో బయోమెట్రిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే నిత్యావసర సరుకులను పారదర్శకంగా అందజేయాలనే లక్ష్యంతో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు రాములు, ఈశ్వర్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

అచ్చంపేట

ntnews.com ntngkl.com

రోడ్ల వెంట చెత్తాచెదారాన్ని తొలగించాలి

పదర : మండల కేంద్రంలో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని మాజీ ఎంపీటీసీ ముత్యాలు యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్ల విస్తర్ణలో భాగంగా రహదారులపై చెత్త, మట్టిని అలాగే ఉంచడంతో రాత్రి సమయంలో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

11న వాలీబాల్ టోర్నమెంట్

పదర : మండలంలో ఈనెల 11న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రమేష్‌యాదవ్, లింగం, శ్రీకాంత్‌చారి, శరత్, రాజు, ఎల్లయ్య, శ్రీను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. మొదటి బహుమతి రూ.25వేలు ఎమ్మెల్యే గువ్వల, ద్వితీయ బహుమతి రూ.15వేలు అంజనేయులు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే జుట్లు తమ పేర్లును నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9703222787, 9985962839, 9581878557 సంప్రదించాలన్నారు.

ప్రెస్‌క్లబ్ భవనం పనులు ప్రారంభం

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో గురువారం ప్రెస్‌క్లబ్ అదనపు భవన నిర్మాణ పనులు ప్రెస్‌క్లబ్ తాలూకా అధ్యక్షుడు చందునాయక్ ప్రారంభించారు. భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు. గత రెండు నెలల క్రితం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. భవన నిర్మాణానికి పూర్తిస్థాయిలో రూ.10లక్షల మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇవ్వగా.. మొదటి విడతగా రూ.5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ తాలుకా ప్రధానకార్యదర్శి రవికుమార్, సీనియర్ పాత్రికేయులు రావూఫ్, శ్రీనివాసులు, భాస్కర్, చంద్రమౌళి, సుధాకర్, బాలీశ్వర్, సాయిబాబు, రాములు, రామలింగయ్య, బాలరాజు, కౌన్సిలర్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, కాంట్రాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కార్యకర్తల దాడి అమానుషం

అచ్చంపేట టౌన్ : మహారాష్ట్రలోని కోరే గా బీమా నది వద్దున అమరులకు నివాళులర్పిస్తున్న వారిపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కార్యకర్తలు దాడి చేయడానికి కారణంగా బాధ్యత వహిస్తూ.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీర్ రాజీనామా చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పాత్కుల శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జరిగిన సంఘటనపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు దివాకర్, శ్యాంసుందర్, బాలస్వామి, చిన్నయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట నగర పంచాతీని.. సందర్శించిన కేంద్ర బృందం



డాక్యుమెంట్లు పరిశీలిస్తున్న కేంద్రబృందం సభ్యులు

అచ్చంపేట టౌన్ : స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని నగరపంచాయతీ కార్యాలయాన్ని గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. పట్టణంలోని పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త సేకరణకు సంబంధించిన వివరాలను చైర్మన్ తులసీరాం, కమిషనర్ వెంకటస్వామిని అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృంద సభ్యులు అనీల్‌కుమార్, భూపాల్ కార్యాలయంలోని సానిటేషన్‌కు సంబంధించిన వివిధ డాక్యుమెంట్లను పరిశీలించారు. శుక్రవారం మరొక బృందం పట్టణంలోని వివిధ కాలనీల్లో పర్యటించనున్నట్లు కమిషనర్ వెంకటస్వామి తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ బందంరాజు, కౌన్సిలర్లు బాల్‌రాజ్, శ్రీనువాస్, మనోహర్ ప్రసాద్, నేతలు నర్సింహ్మారెడ్డి, పర్వతాలు, శేఖర్, హుస్సేన్, సిబ్బంది జగదీష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్



రామాపూర్‌లో రోడ్డు ఊడ్చుతున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్వచ్ఛ భారత్

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : మండలంలోని రామాపూర్ గ్రామంలో కొల్లాపూర్ ప్రభుత్వ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సేవాపథకం(ఎన్‌ఎస్‌ఎస్) శిబిరం రెండో రోజు గురువారం విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బాలరాజు ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గ్రామంలోని రోడ్లను ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జి వెంకటేశం, అధ్యాపకులు దేవరాజు, పాఠశాల హెచ్‌ఎం శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

కొల్లాపూర్,నమస్తేతెలంగాణ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు సంఘటితమై పోరాడి సాధించుకోవాలని టీమాస్ రాష్ట్ర నాయకుడు నంద్యాల నర్సింహ్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కుడికిళ్ల గ్రామంలో గురువారం జరిగిన టీమాస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకుడు పర్వతాలు, మండల నాయకుడు ఈశ్వర్, నాయకులు అర్జునయ్య పాల్గొన్నారు.

విద్యా ప్రేరణ సదస్సును వినియోగించుకోవాలి

కొల్లాపూర్‌టౌన్ : పట్టణంలో శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న విద్యా ప్రేరణ సదస్సును ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మకొండ రమేష్ విద్యార్థులను కోరారు. టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులను సదస్సుకు విధిగా హాజరయ్యే విధంగా చొరవ చూపుతున్నట్లు ఆయన తెలిపారు.

విద్యా వలంటీర్లను నియమించాలి

పెద్దకొత్తపల్లి : మండలంలోని బాచారం ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉన్నారని, ఆ విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. విద్యా వలంటీర్‌ను నియమించాలని ఎంఈవోకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

సోమశిలలో వాల్మీకి గ్రామ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : మండలంలోని సోమశిలలో గురువారం వాల్మీకి సంఘం నియోజకవర్గ నాయకుడు కుబేరుడు ఆధ్వర్యంలో ఆసంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింహ, ఉపాధ్యక్షులుగా బోయశ్రీను, మద్దిలేటి, కార్యదర్శి బాలస్వామి తదితరులు ఎన్నికయ్యారు.

అంధులకు సన్మానించిన రంగినేని

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : అంధుడు లూయి బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ అభిమాన సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో అంధుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంధులను గౌరవించి, మానసికంగా మనోధైర్యం కల్పించాలన్నారు. అంధులకు 10శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించి వారికి ప్రభుత్వాలు అండగా నిలువాలని రంగినేని విజ్ఞప్తి చేశారు. విద్యలేని అంధులకు నెలకు రూ.5వేలు గౌరవవేతనం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం అంధులను శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కాటం జంబులయ్య, నాయకులు కాళహస్తి రంగదాసు, జమీల్ అహ్మద్, న్యాయవాది మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో అంధులను సన్మానిస్తున్న రంగినేని జగదీశ్వరుడు

బాధిత కుటుంబానికి..

అండగా ఉంటా

- సత్యనారాయణ యాదవ్ మరణం తీరని లోటు
- సంతాపం తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు



సత్యనారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్‌టౌన్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణించిన టీఆర్‌ఎస్ కార్యకర్త సత్యనారాయణ కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని మొలచింతలపల్లి గ్రామ టీఆర్‌ఎస్ కార్యకర్త కొమ్మ సత్యనారాయణ యాదవ్ డిసెంబర్ 31వ తేదీన కొల్లాపూర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో మోటర్ సైకిల్‌పై నుంచి కింద పడిన తీవ్రంగా గాయపడ్డారు. అతడిని హైదరాబాద్‌లోని యశోద, గాంధీ దవాఖానల్లో చికిత్స చేయించినప్పటికీ ఆయన కోలోకోలేక పోయాడు. చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయం తెలిసిన మంత్రి జూపల్లి గురువారం మధ్యాహ్నం మొలచింతపల్లికి చేరుకొని సత్యనారాయణ భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని, మాజీ సర్పంచ్, టీఆర్‌ఎస్ నాయకులు కొమ్మ వెంకటస్వామి యాదవ్‌ను ఆయన ఓదార్చారు. సత్యనారాయణ మృతి తీరని లోటని మంత్రి జూపల్లి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కంటనీరు పెట్టుకొని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మృతునికి భార్య, కూతురు, కుమారులు ఉన్నారు. వారి చదువులను తానే స్వయంగా చదివిస్తానని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా తన స్వతాహాగా ఆర్థిక సాయం అందజేస్తానన్నారు.

ఆయన వెం ట జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు నర్సింహారావు, ఈజీఎంఎం డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎక్బాల్, టీఆర్‌ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు చంద్రశేఖర్‌శెట్టి, పసుపుల నర్సింహ, సర్పంచులు బాలరాజు, హైమావతి బాలస్వామిగౌడ్, ఎంపీటీసీ బోడమ్మ, లోక్యా నాయక్, పెద్దకొత్తపల్లి కో ఆప్షన్ సభ్యులు కలీం, టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మకొండ రమేష్, నాయకులు వెంకటేష్ యాదవ్, ప్రవీణ్‌గౌడ్, బాలస్వామిగౌడ్, జీపీ వెంకటస్వామి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లిని కలిసిన నాయకులు



మంత్రి జూపల్లిని కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు నామోజీ

కొల్లాపూర్‌టౌన్ : మంత్రి జూపల్లి కృష్ణారావును బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామోజీ గురువారం ఉదయం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొల్లాపూర్ పట్టణంలోని ఎంజీకేఎల్‌ఐ అతిథి గృహంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి జూపల్లిని నామోజితో పాటు ఉమ్మడి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు రతంగ్‌పాండురెడ్డి, ఆ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు బృందం కలిసింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి మంత్రి జూపల్లి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది.

కల్వకుర్తి ఏరియాలో లోఓల్టేజీ నివారించండి

కల్వకుర్తి మండలంలో విద్యుత్ సమస్య, లోఓల్టేజీ సమస్యలు నివారించేందుకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ డివిజన్ విద్యుత్ అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి జూపల్లిని కల్వకుర్తి నగర పంచాయతీ చైర్మన్ శ్రీశైలం, జడ్పీటీసీ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ సూర్యప్రకాష్, మాణిక్‌లు కలిసారు. కల్వకుర్తి పట్టణానికి సంబంధించి, నగర పంచాయతీకి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. రేపటిలోగా కల్వకుర్తిలో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖాధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ పరంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు అందజేయాలని డీఈని మంత్రి ఆదేశించారు.

తాపీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

కొల్లాపూర్‌టౌన్ : తాపీ భవన నిర్మాణ, ఇతర రంగ నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని కార్మిక శాఖ ఏడీ శంకర్, మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి జేవీ రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని స్టేడియం భవనంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి, న్యాక్ సంస్థల ఆధ్వర్యంలో తాపి కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. 15 రోజుల పాటు నిర్మాణ రంగ అంశాలపై ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అయితే శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన వసతితో పాటు రూ.300లు స్టైఫండ్‌గా అందజేయడం జరుగుతుందన్నారు. అయితే కార్మిక శాఖలో కార్మికులు రిజిస్ట్రేషన్ చేయించుకొని గుర్తింపు కార్డు ఉన్న వారే అర్హులవుతారన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ధ్రువపత్రాలను అ ందజేస్తామన్నారు. ఉచితంగా షూ ఒక జత, హెల్మెట్, ఆప్రాన్, స్టేషనరీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌వో ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేవీ రామారావు

దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : భీమ్ కోరెగావ్ గ్రామంలో దళితులపై భౌతికదాడులకు చేసి వారి వాహనాలను ధ్వంసం చేసిన మతచాందాసవాదులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దుండగులను శిక్షించాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులంతా ఒక్కటై రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు కుర్మయ్య, సిద్దయ్య, మురళి, మధు, ఎం.రమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను తిప్పికొడదాం

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపటి నుంచి దళితులు, అభ్యుదవాదులు, వామపక్ష విద్యార్థి సంఘాలపై మతోన్మాదుల దాడులు పెచ్చరిల్లిపోతున్నాయని, ఈదాడులను ప్రజాస్వామికవాదులు తిప్పికొట్టేందుకు సిద్ధంకావాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతూరి ధర్మతేజ పిలుపునిచ్చారు. ఏఐఎస్‌ఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీలో దళిత వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై కాషాయవాదులు భౌతికదాడులకు దిగడం సమంజసం కాదన్నారు. ఈనెల 6, 7 తేదీల్లో వరంగల్‌లో తమ సంఘం జాతీయ సమావేశాలు జరుగబోతున్నాయన్నారు. సమావేశంలో ఆ సంఘం తాలూకా ప్రధానకార్యదర్శి సతీష్‌కుమార్, నాయకులు జగదీశ్, మహేష్, నరేష్, కిరణ్, రాముడు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న టీజేఏసీ చైర్మన్ కోదండరాం

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు చదువుకుంటేనే సమాజంలో మార్పు వస్తుందని తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. సావిత్రీబాయి జయంతి సందర్భంగా తెలంగాణ నవ నిర్మాణ వేదిక, టీజేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన మహనీయుల స్ఫూర్తి సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సభకు రాష్ట్ర పాలిటెక్నిక్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ నవ నిర్మాణ వేదిక అధ్యక్షుడు మురళీధర్‌గుప్తా అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ విద్యతోనే సామాజిక చైతన్యం తీసుకురావాలని నాడు జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే ఎంతో కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఈ సభలో జస్టిస్ చంద్రకుమార్, మురళిధర్‌గుప్తా, వనపర్తి జేఏసీ కన్వీనర్ వేణుగోపాల్, మార్పు కళామండలి అధ్యక్షుడు నర్సింహ, వాగ్గేయ కారుడు రాజారాంప్రకాష్, కొల్లాపూర్ జేఏసీ నాయకుడు ఆదివసంతకుమార్, శ్రీనివాసులు, రాములు మాట్లాడారు. అంతకముందు వారు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభ అనంతరం పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

పెద్దకొత్తపల్లి : మండలంలోని నారాయణపల్లి, గంట్రావ్‌పల్లి పాఠశాలను ఎంఈవో శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో పాఠాలను చదివించారు.

విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నాగర్‌కర్నూల్ రూరల్ : ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో ఉండి చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా వార్డెన్లు చర్యలు తీసుకోవాలని డీఆర్వో, ఇన్‌చార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మదుసూధన్‌నాయక్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం వార్డెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షకులను ఏర్పాటు చేసి వివిధ సబ్జెక్ట్‌లపై పట్టు సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ మొహమ్మద్ సబీల్, ఏఎస్‌డబ్ల్యూవో రాంలాల్, శ్రీకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ జట్టుపై..

కేజీ వారియర్స్ జట్టు విజయం

అచ్చంపేట టౌన్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మారకార్థం అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. గురువారం అక్రం క్రికెట్ క్లబ్ హైదరాబాద్– ఆర్‌ఎస్‌కేఎస్ క్రికెట్ క్లబ్ అచ్చంపేట జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అక్రం క్రికెట్ క్లబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లకుగాను 19 ఓవర్లలో 112 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. అక్రం సీసీ జట్టు బ్యాట్స్‌మెన్ మహ్మూద్ 26పరుగులు చేయగా, అఫ్రోజ్ 25పరుగులు చేశారు. ఆర్‌ఎస్‌కేఎస్ అచ్చంపేట జట్టు బౌలర్ రమేష్ నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి 18 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 113 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన అచ్చంపేట ఆర్‌ఎస్‌కేఎస్ క్రికెట్ జట్టు కేవలం 14.2 ఓవర్లలోనే 5వికెట్‌లు నష్టపోయి విజయం సాధించారు. 35పరుగులు చేసి జట్టు విజయంలో కీలక భూమిక పోషించిన సుదర్శన్‌కు మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ దక్కింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో కేజీ వారియర్స్ అచ్చంపేట – మిర్యాలగూడ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన మిర్యాలగూడ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన కేజీ వారియర్స్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 145పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. కేజీ వారియర్స్ బ్యాట్స్‌మెన్ యశ్వంత్‌రెడ్డి 72 పరుగులు సాధించాడు. మిర్యాలగూడ జట్టు బౌలర్ శంకర్ 4–25–3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 146 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన మిర్యాలగూడ జట్టు నిర్ణీత ఓవర్లలో 109పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. మ్యాచ్‌లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం అంపైర్లు ఎస్కే శ్రీనువాసరావు, రాజు అపైర్లుగా వ్యవహరించారు.

పరీక్షలకు విద్యార్థులను..

సిద్ధం చేయండి

- ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారు..
- రెండు నెలలు శ్రమించండి
- మంచి ఫలితాలు వచ్చేలా బోధన చేయండి
- గతేడాదికంటే మంచి ఫలితాలు సాధించాలి
- చదువుపట్ల అశ్రద్ధపై మార్పు రావాలి
- జిల్లా గజిటెడ్ హెచ్‌ఎంల సమావేశంలో కలెక్టర్ శ్రీధర్



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్ టౌన్ : విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని, ఈ రెండు నెలలపాటు మరింత శ్రమించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో జిల్లాలోని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. కొందరు మినహా చాలా మంది ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులకు మంచి గ్రేడులు వచ్చేలా బలహీనంగా ఉన్న సబ్జెక్టుల్లో విద్యను బోధిస్తూ మంచి ఫలితాలు రాబట్టడానికి కృషి చేస్తున్నారన్నారు. అయితే తనకున్న నివేదికల ఆధారంగా కొంత మంది ఉపాధ్యాయుల అశ్రద్ధ వల్ల కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని, వారి వల్ల విద్యావ్యవస్థకు చెడ్డపేరు వస్తుందని ఇది ఎంత మాత్రం తనకు అంగీకారం కాదని పేర్కొన్నారు. వారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని ఎడల వారి ఆ శ్రద్ధకు ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే మరింత మంచి ఫలితాలు ఆశిస్తున్నానన్నారు. ఇందుకు గాను తగు సూచనలకు అసరమైన చర్యలకు ప్రతి నియోజకవర్గానికి ఒక జీహెచ్ఎంను నియమించడం జరిగిందన్నారు. ఏ పాఠశాలలో ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో నివేదికలు సిద్ధం చేసుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ రెండు నెలలపాటు తాను మిగతా అధికారులు వారంలో మూడు రోజులు పాఠశాలల్లో పర్యటించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు.

మార్కులకంటే పరిజ్ఞానంతో ముఖ్యం..

విద్యార్థులు చదువు విషయంలో మార్కులు, గ్రేడింగ్ కంటే వారిలో జ్ఞానమే ముఖ్యమైనదని కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ వార్షిక పరీక్షలకే పరిమితం కాకుండా మున్ముందు చదువులకు, పోటీ పరీక్షలకు మంచి విజయాలు సాధించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. మెరుగైన ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉండేందుకు ప్రతి ఉపాధ్యాయుడు తనవంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ప్రకాష్‌శర్మ, కొల్లాపూర్‌కు చంద్రశేఖర్, అచ్చంపేటకు తిరుపతయ్య, కల్వకుర్తికి శేఖర్‌రెడ్డిని ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు.

అభివృద్ధికి 5 శాఖలు ప్రదానం..

జిల్లా, రాష్ట్రం లేదా ఏ ప్రాంతమైన ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా.. 5 విభాగాలు బాగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నీటి పారుదల, వ్యవసాయం, అనుబంధశాఖలు, విద్య, వైద్యశాఖలు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించినప్పుడే ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. గత సంవత్సరం జిల్లాలో నీటి పారుదల పరంగా పంట పొలాలకు సాగునీరు అందించడంతో పంటల ఉత్పత్తి పెరిగి ప్రజల తలసరి ఆదాయం రూ.10 వేలు పెరిగిందని ఉదాహరణగా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో డీఈవో జనార్దన్‌రావు, డీపీఆర్వో రామ్మోహన్‌రావు, డిప్యూటీ డీఈవో శ్రీధర్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



హాజరైన ప్రధానోపాధ్యాయులు

రికార్డుల్లో నమోదై..

వాస్తవంగా లేని గ్రామాల తొలగింపు

■ జేసీ సురేందర్‌కరణ్



బల్మూరు : మ్యాపును పరిశీలిస్తున్న జేసీ

లింగాల : రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదై ఉండి వాస్తవంగా ప్రజలు నివసించని గ్రామాలను రికార్డుల్లోంచి తొలగించే చర్యలను ప్రభుత్వ పరంగా చేపట్టినట్లు జేసీ సురేందర్‌కరణ్ తెలిపారు. గురువారం మండలంలోని రాయవరం గ్రామాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జేసీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయవరం గ్రామ శివారులో రాఘాయపల్లి, చందాపూర్ అనే గ్రామాలు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులలో నమోదై ఉందని వాటి వివరాలను సేకరించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి సందర్శించినట్లు తెలిపారు. వాస్తవంగా ఈ గ్రామాలు లేవని ప్రజలు నివసించని గ్రామాలను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను, వివిధ గ్రామాల మ్యాప్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో అమరేందర్, తహసీల్దార్ శరబందు, వీఆర్వో తిరుపతయ్య, ఎస్‌వో మల్లారెడ్డి పాల్గొన్నారు.

రామగిరి మ్యాప్ పరిశీలించిన జేసీ


బల్మూరు : మండలంలోని రామగిరి రెవెన్యూ మ్యాప్, నక్షలను జేసీ సేరేందర్‌కరణ్ గురువారం పరిశీలించారు. అంబగిరి–మైలారం దగ్గర అధికారులతో మ్యాప్‌ను పరిశీలించి రామగిరిలో 1938లోపు 60ఎకరాలులు సాగు చేసినట్లు గుర్తించారు. దాని విస్తీరణం దాదాపు 800 ఎకరాలకు పైగా ఉందని అందుకే రామగిరిని గతంలో రెవెన్యూ గ్రామంగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో జోజీ, ఆర్డీవో అమరేందర్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

కల్వకుర్తి

ntnews.com ntngkl.com

పరిసరాల శుభ్రతతో.. ఆరోగ్యానికి భద్రత

- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన
- పాల్గొన్న నగరపంచాయతీ వైస్ చైర్మన్, కమిషనర్
- యాప్ డౌన్‌లోడ్ చేసుకొని పారిశుద్ధ్య సమస్యలను తెలపాలి


ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్


పాఠశాలలో మొక్క నాటుతున్న కమిషనర్, వైస్ చైర్మన్

కల్వకుర్తిటౌన్ : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యానికి భద్రత కలుగుతుందని నగరపంచాయతీ కమిషనర్ సాబేర్‌అలీ, నగరపంచాయతీ వైస్ చైర్మన్ షాహెద్‌లు తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, విజడమ్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2018 కార్యక్రమంలో భాగంగా పట్టణాన్ని స్వచ్ఛ కల్వకుర్తిగా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజలను పారిశుద్ధ్యం పట్ల చైతన్యం చేయడంతో పాటు, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా తయారుచేసేందుకు విద్యార్థులు తమ వంతు ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాల గురించి వివరించాలని తెలిపారు. పట్టణంలోని ఇండ్లు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, స్కూల్స్, కాలేజీలు మొదలగు ప్రదేశాల్లో చెత్తను వేయకుండా ఆయా సంస్థల యజమానులు చూడాలన్నారు. తమ వద్దకు వచ్చే వారికి పారిశుద్ధ్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. చెత్తను తడి, పొడి చెత్తలుగా విభజించి పురపాలక సంఘం వాహనంలో వేయాలని పట్టణవాసులను కోరారు. పట్టణ ప్రజలు తమ మొబైల్ నుంచి కల్వకుర్తి సిటిజన్ బుడ్డీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ తమ పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య సమస్యలను తెలపాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రతిజ్ఞ చేయించారు. విజడమ్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, నగరపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ కార్యకర్తకు ఆర్థిక సాయం


బాధితులకు నగదును అందజేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన నీరటి కుమార్ కుటుంబానికి టీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొట్ర గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త నీరటి కుమార్ తండ్రి ముత్యాలు ఇటీవల మృతి చెందగా గురువారం భాదిత కుటుంబాన్ని గోళి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి భార్య లక్ష్మమ్మకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట గోళీ యువసేన నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుభాష్, గుమ్మకొండ రాజు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీపీ రామేశ్వరమ్మ

కల్వకుర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను కల్వకుర్తి ఎంపీపీ లంకాల రామేశ్వరమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్మాణాలకు నిధులు మంజూరైనా ఇసుక కొరత వల్ల జాప్యం జరుగుతోందని, నిర్మాణాలు వేగవంతంగా నిర్వహించేందుకు ఇసుక అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన విధంగా ఇసుకను అందించి మండలాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కలెక్టర్‌ను కలిసినవారిలో లంకాల శ్రీనివాస్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, గోవిందు, శివప్రసాద్‌ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ : మండల కేంద్రంలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఎమ్మార్సీ ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఆంజనేయులు, జీహెచ్‌ఎంలు అంజయ్య, శ్రీనువాసులు మండలాధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి రాంచందర్, ఉపాధ్యక్షుడు నాగయ్య, కార్యవర్గ ప్రతినిధులు ఎలీషా, వెంకటయ్య, జంగయ్య, రవి, రమేష్ ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

కల్వకుర్తి రూరల్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి ధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిహోమం ప్రత్యేపూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్వాములకు, భక్తులకు సంబు సుధాకర్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప కొండ శబరిమలైలో దీక్షా విరమణ చేస్తునట్లు గురుస్వాములు బృంగిశ్రీను, దొంతు పాండు,బృంగి ప్రవీన్, ఆంజనేయులు, తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ విజితారెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు


ఇరుముడి ధారణ చేస్తున్న భక్తులు

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

వెల్దండ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని డీఆర్‌డీఏ ఏపీడీ గోవిందరాజులు అన్నారు. మండలంలోని రాచూర్ గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలను గురువారం ఆయన పరిశీలించారు. నాటిన మొక్కలను బతికించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈజీఎస్ సిబ్బంది ఎప్పటికప్పుడు మొక్కలను పర్యవేక్షిస్తూ నీటిని పోయించాలన్నారు. మొక్కలు భావి తరాలకు పునాదులన్నారు. ఆయన వెంట ఏపీవో లక్ష్మయ్య, టీఏ లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ ఉన్నారు.


రాచూర్‌లో మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ గోవిందరాజులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


రైతులకు పడాలను పంపిణీ చేస్తున్న ఎవో చిన్న హుస్సేన్

చారకొండ : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిన్నహుస్సేన్ యాదవ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో రైతులకు పడాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టుతుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శిల్పాదేవిలాల్, ఉపసర్పంచ్ పద్మ, ఎఈవో రేణుక, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గజ్జె యాదయ్య, నాయకులు సవారి జంగయ్య, సమరం, మద్ది నారయణరెడ్డి, వెంకటయ్య, చంద్రశేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.

చురుకుగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

కల్వకుర్తి రూరల్ : మండలంలోని జిళ్ళెల్ల గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. దాదాపు రూ.13 లక్షల అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ పనులను సర్పంచ్ గుమ్మకొండ రాములు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భవన పూర్తిచేయడానికి నిధులు సరిపోకపోవడంతో మరో రూ.3లక్షలు ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన మోడల్ గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వానికి గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఊర్కొండ : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనం ముందు టీఎస్‌యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను గురువారం తహసీల్దార్ రాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, కోశాధికారి రాములు, జిల్లా ప్రతినిధులు బక్యానాయక్, పాండయ్య, ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నవ్యానాయక్, శ్రీదేవి, కవిత, ఓటు హక్కు సాధన సమితి కన్వీనర్ చంద్రశేఖర్ ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

వంగూరు : విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ మెషక్ అన్నారు. గురువారం మం డల కేంద్రంలోని ప్రాథమిక బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు స్వర్ణలత, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

ఊర్కొండ : మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగే సభ, ఉమ్మడి ఊర్కొండ-మిడ్జిల్ మండల టీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశానికి మండల టీఆర్‌ఎస్ పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎంపీపీ దీపాగోపారెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గిరినాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. కార్యకర్తల సమావేశంతో పాటు, మిడ్జిల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా.సీ.లక్ష్మారెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

వాసవీ, వనితా క్లబ్ జోన్ చైర్మన్ల ఎన్నిక


నియామక పత్రాలు అందుకుంటున్న చైర్మన్లు

కల్వకుర్తిటౌన్ : హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో జరిగిన వాసవీక్లబ్ ఇంటర్నేషన్ డిస్ట్రిక్ట్ వీ102ఏ క్యాబినేట్ సమావేశంలో కల్వకుర్తికి చెందిన కలిమి చెర్ల గోపాల్, కలిమిచెర్ల స్వాతిలు వాసవీక్లబ్ జోన్ చైర్మన్లుగా నియమితులయ్యారు. వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు వంకదార వాసుదేవ రావు ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ ఎర్రమళ్ల శ్రవణ్‌కుమార్‌లు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ జూలూరి రమేష్‌బాబు, రీజియన్ చైర్మన్ కలిమిచెర్ల రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజును కలిసిన నేత

వెల్దండ : టీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును మండలంలోని బైరాపూర్ గ్రామ టీఆర్‌ఎస్ నేత దార్ల కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ రాజు ఇంటి వద్ద ఆయనను కలిసి బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు బోకే అందజేస్తున్న దృశ్యం


ఉప్పునుంతల వ్యవసాయ పొలాల మధ్య పరుగులు పెడుతున్న కృష్ణమ్మ

కరువు నేలను.. ముద్దాడిన కృష్ణమ్మ

- ఊళ్ల నిండా ఉపాధి
- సాగునీరు తెచ్చిన భారీ మార్పు
- యాసంగిలో నిండుగా చెరువులు, కుంటలు
- స్వరాష్ట్రంలో తొలిసారి పొలాలకు మళ్లిన కృష్ణమ్మ
- పచ్చటి పొలాలతో కళ కళ లాడుతున్న గ్రామాలు
- పంట చేలమీద కొంగల గుంపుల సవ్వళ్లు
- హరిత విప్లవానికి కేరాఫ్‌గా నిలిచిన 'ఉప్పునుంతల'
- ఎంజీకేఎల్ఐ నీళ్లతో నిండిన 34 చెరువులు
- సంతోషంగా సాగు పనుల్లో రైతులు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: ప్రాంతంలో ఒకనాడు కనిపించిన పక్షులన్నీ మళ్లీ చేను చెలకలకు చేరుకుంటున్నాయి. చెరువు గట్లు, పంట పొలాల్లో కొంగల గుంపులు బారులు తీరి స్వాగతం పలుకుతున్నాయి. కరువుతో ఎండిన నేలమీద స్వరాష్ట్రంలో కృష్ణమ్మ నేలకు తాకింది. కృష్ణమ్మ సవ్వడితో పులకించిన కృష్ణమ్మ తరలిరావడంతో తిరిగి మునుపడి మారిదిగా కప్పల బెకబెకలు మళ్లీ వినిపిస్తున్నాయి. గత వలస పాలనలో ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ తల్లి గోస తీసింది. వ్యవసాయం ఏడ్చించి. పొలాలు బీళ్లుగా మారాయి. కనీసం తాగేందుకు నీళ్లు దొరకని పరిస్థితి. చెరువులు నోరెళ్లబెట్టాయి. వానలు కురిసిన..వాగులు..వరదలు పారిన నిండుగా పోతున్న కృష్ణమ్మ తల్లి కరువు నేలకు చూసి కన్నీరు కర్చడమే తప్ప చుక్క నీటిని ఇవ్వలేని దౌర్భగ్యస్థితి. తెలంగాణలోని పల్లెల బతుకు మార్పు కోసమే తెలంగాణ ఆవిర్భవించింది.

ఉద్యమ పార్టీ తెలంగాణలో మొదటిసారి గద్దెనెక్కడం..సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో పల్లెల స్థితిగతులు మారుతున్నాయి. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు పారడంతో ఆకుపచ్చ విప్లవాన్ని పురుడుపోసుకున్నది. దీంతో వలస అచ్చంపేట ప్రాంతం దశ-దిశా మారుతున్నది. గతంలో లొట్టపీసుచెట్లు, కంపతారు చెట్లతో నిండి కరువు కాటకాల గుర్తు చేసే చెరువు ఆవరణ ఇప్పుడు మిషన్ కాకతీయ పరుగులు పెట్టడంతో చెరువుల వ్యవస్థలో కొత్త మార్పులు వచ్చాయి. చెరువులు, కుంటలు నిండడంతో ఊర్లు సందడిగా మారాయి. జనానికి చేతినిండా పని దొరికింది. కూలీలకు తీరక లేని సందర్భం. ఏవరు పోలాల్లో రైతులు బీజీగా కనిపిస్తున్నారు. పక్క మనితో మాట్లాడుకునే తీరిక లేకుండా పోయింది. ఎంజీకేఎల్ఐ నీళ్ల రాకతో పల్లెల స్థితిగతులు మారుతున్నాయి. సాగు నీరు వచ్చిన ప్రాంతాల్లో భారీ మార్పు కనిపిస్తోంది.

స్వరాష్ట్రంలో తొలిసారి పొలాలకు మళ్లిన కృష్ణమ్మ

ఉమ్మడి పాలనలో ఉనికి కోల్పోయిన ఎవుసం తెలంగాణ రాష్ట్రంలో పండుగలా మారింది. సాగుకు కేసీఆర్ సర్కారు సంపూర్ణ సహకారం అందిస్తోంది. రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. కాలువల ద్వారా నీళ్లు పారుతున్న పల్లెల్లో జనం సంబురంగా మురిసిపోతున్నారు. నీళ్ల రాకతో రైతుల ముఖాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. కర్షకుల కష్టాలు తెలిసిన రాష్ట్ర సర్కారు గత ప్రభుత్వాలకు భిన్నంగా మునుపెన్నడూ లేని విధంగా రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. దీంతో దుర్భిక్ష ప్రాంతాలకు సాగునీరు అందుతొంది.

దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న అచ్చంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు కృష్ణ జలాలు అందుతున్నాయి. ఇటీవల వర్షాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసిన ఈ ప్రాంతంలో తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ఈ ప్రాంతాలోని చెరువుల్లోకి తగినంత నీరు చేరలేదు. అయితే ఎంజీకేఎల్ఐ కాలువల వల్ల గొలుసు కట్టు చెరువులు పూర్వవైభవం సంతరించుకోగా ఒకప్పుడు వెలవెలబోయిన ఆయకట్టు భూములు ఇప్పుడు ఆకుపచ్చగా మారాయి. యాసంగి సాగు జోరందుకుంది. తెలంగాణ సర్కారు వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుండడంతో పాటు కేఎల్ఐ రాకతో చెరువులు, కుంటలు నిండి భూగర్భజలాలు పెరిగి బోరు బావుల కింద యాసంగి పంట విస్తీర్ణం మరింత పెరిగింది. నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పండ్ల తోటలు, కూరగాయల సాగుపై దృష్టి పెట్టారు. చాలా ఏళ్ల తర్వాత రెండు పంటలు పండుతుండటంతో రైతన్నలు రెట్టింపు ఉత్సాహంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.


మూగజీవాల దాహం తీరుస్తూ..

34 చెరువులకు జలకళ

అచ్చంపేట నియోజకవర్గంలోని ఎంజీకేఎల్ఐ నీళ్లతో దాదాపు 34 చెరువులను నింపారు. చెరువులు నింపడంతో వాటికింద ఉన్న బోరు, బావులలో భూగర్భజలాలు పెరిగి ఆయకట్టు మరింత పెరిగింది. ఎంజికేఎల్ఐ నీళ్లతో చెరువులు నిండి కళకళలాడుతున్నాయి.


ఉప్పునుంతలలో స్ప్రింక్లర్ల ద్వారా పల్లీ పంటను సాగు చేస్తున్న దృశ్యం

ఈసారి కరెంటు, నీళ్లకు ఢోకాలేదు



గతంలో ఎప్పుడు చూడలేదు. ఈసారి కరెంటుకు, నీళ్లకు ఢోకాలేదు. మేము మా ఊరికి చెందిన 15ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాను. నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కాలువ నీళ్లు తెచ్చి చెరువును నింపారు. దీంతో చెరువు కింద ఉన్న మొత్తం భూమిని దున్ని వరి వేస్తున్నాం. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. నీళ్లు తాగేందుకు కూడా ఢోకాలేదు. కేసీఆర్ సార్ బాగా చేసిండు.

– కృష్ణయ్య, రైతు, ఉప్పునుంతల

చెరువు నింపడంతో మా బోరు,బావి ఊటపట్టింది



మా ఊరి చెరువు కాలువ నీళ్లతో నింపారు. దీంతో మా పోలంలోని బోరు, బావి ఊటపట్టింది. వర్షాకాలం నీళ్లు లేకున్నవి. ఇప్పుడు నీళ్లు రావడంతో వరి వేసేందుకు సిద్ధం చేశాము. యాసంగిలో నీళ్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. మాకు ఆరెకరాల పొలం ఉంది. కరెంటు ఫుల్లుగా ఉంది. చెరువులో నీళ్లుంతకాలం మా పొలాలకు బోర్లు, బావికి ఇబ్బంది లేదు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మంచిగా చేస్తుంది. మాకైతే బాగుంది.

– కౌసల్య, మహిళారైతు, సదగోడు

28వేల ఎకరాల్లో యాసంగి సాగు

ఎంజీకేఎల్ఐ కాలువలు, చెరువుల కింద నియోజకవర్గంలో దాదాపు 28వేల ఎకరాల భూమి యాసంగిలో సాగు అవుతుంది. నీళ్లు పారుతున్న ప్రాంతాలలో రైతులు ఎక్కడ చూసిన పనుల్లో నిమగ్నమై ఉన్నారు. యాసంగిలో వరి విస్తీర్ణం పెరిగింది. ఇప్పటికే కొందరు రైతులు నాట్లు పూర్తి చేయగా మరి కొన్ని చోట్ల నారుమళ్లు సిద్ధమవుతున్నాయి. ఎంజికేఎల్ఐ కాలువల ద్వారా కృష్ణా జలాలతో చెరువులను నింపడంతో రైతులు యాసంగిలో వేరుశనగా, వరి, కూరగాయల సాగుపై దృష్టిపెట్టారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి రైతులు రెండు పంటలు సాగు చేస్తుండగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఉప్పునుంతల మండలంలో పెనిమిళ్ల, గువ్వలోనిపల్లి, ఈరట్వానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులు మినహా మిగిలిన అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న, పెద్ద చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. దుందుభీ ద్వారా నీళ్లను పారించి డిండి రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపారు. డిండిని నింపి నీళ్లను కిందకు వదులుతున్నారు. దుందుభీ వాగు ఇరువైపులా బావులు, బోర్లలో భూగర్భజలాలు పెరగడంతో యాసింగి సాగు పెరిగింది. నీళ్లు పారిన గ్రామాల్లో తాగు, సాగు నీటి సమస్య లేకుండా పోయింది.

అచ్చంపేట నియోజకవర్గంలోని ఎంజీకేఎల్ఐ నీళ్లతో దాదాపు 34 చెరువులను నింపారు. చెరువు గ్రామాల వారీగా వివరాలు..

చెరువు	గ్రామం	మండలం
ఊరచెరువు	జిన్‌కుంట	బల్మూర్
జెల్కంచెరువు	కొండారెడ్డిపల్లి	బల్మూర్
పెద్ద చెరువు	తుమ్మెన్‌పేట	బల్మూర్
గుండ్లకుంట	కోమటికుంట	లింగాల
లింగారెడ్డికుంట	కోమటికుంట	లింగాల
సోమయ్య చెరువు	జినుగుపల్లి	లింగాల
పెద్ద చెరువు	శాయిన్‌పేట	లింగాల
దొర్లకుంట	శాయిన్‌పేట	లింగాల
రంగసముద్రం	అంబట్‌పల్లి	లింగాల
నల్ల చెరువు	అంబట్‌పల్లి	లింగాల
జంగల నర్సయ్యకుంట	అంబట్‌పల్లి	లింగాల
వడ్లోనికుంట	అంబట్‌పల్లి	లింగాల
పెద్దవాగు	అంబట్‌పల్లి	లింగాల
చికటి చెరువు	ధారారం	బల్మూర్
పెద్దకర్ణంకుంట	లింగాల	లింగాల
చిన్నకర్ణంకుంట	లింగాల	లింగాల
చింతల చెరువు	కొత్తకుంటపల్లి	లింగాల
శేషయ్యకుంట	కొత్తకుంటపల్లి	లింగాల
గుడోని చెరువు	కొత్తకుంటపల్లి	లింగాల
రంగ సముద్రం	కొత్తకుంటపల్లి	లింగాల
ఊరచెరువు	మామిళ్లపల్లి	ఉప్పునుంతల
మాలకుంట	మామిళ్లపల్లి	ఉప్పునుంతల
మహాసముద్రం	ఉప్పునుంతల	ఉప్పునుంతల
ములగవాగు కత్వ	ఉప్పునుంతల	ఉప్పునుంతల
మర్యాద సముద్రం	గట్టుగాడిపల్లి	ఉప్పునుంతల
ఊరచెరువు	ఉప్పరిపల్లి	ఉప్పునుంతల
వెంకటేశ్వర్లు చెరువు	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
య్యవారికుంట	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
సాకలి మడుగు	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
గొల్లవాగు కత్వ	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
పెద్ద చెరువు	రంగాపూర్	వంగూరు
తుమ్మలసముద్రం	కొనాపూర్	వంగూరు
పెద్దచెరువు	మిట్టసదగోడు	వంగూరు


ఉప్పునుంతల: సదగోడులో వరినాట్లు వేస్తున్న కూలీలు


ఎంజీకేఎల్ ఐ నీటితో కళ కళ లాడుతున్న ఘట్‌గాడ్‌పల్లి చెరువు


ఎత్తం పెద్ద చెరువుకింద వరి తుకం పనుల్లో కూలీలు

చెరువులకు.. జలకళ

- కృష్ణా జలాల రాకతో రైతుల సంబురం
- జోరుగా యాసంగి వరినాట్లు
- పొలం పనుల్లో అన్నదాతలు బిజీబిజీ
- కోనసీమను తలపిస్తున్న కొల్లాపూర్ ప్రాంతం


నీటితో కళ కళ లాడుతున్న నాగులపల్లి నల్లా చెరువు

ఒకప్పుడు గువ్వలు గుడ్లు పెట్టని బీడు పొలాలు నేడు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. 30 ఏళ్లుగా రైతుల వ్యవసాయ పొలాలకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఏళ్ల తరబడి బీళ్లుగా మారాయి. రైతులు జీవనోపాధి కరువై పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉండేది. ప్రభుత్వం చెరువులు, కుంటలకు మరమ్మతు చేపట్టి, ఎత్తిపోతల ద్వారా నీటిని నింపడంతో జలకళ సంతరించుకుంది.

- కోడేరు

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చెరువులు కుంటలే జీవనాధారమని గ్రహించింది. ఇందుకుగాను సీమాంధ్ర పాలనలో ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని చెరువులుకుంటలను మరమ్మతులు చేయడానికి సంకల్పించింది. వెంటనే మిషన్ కాకతీయ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదలు పెట్టింది. ఈపథకంలో మూడు విడతల్లో చెరువులు కుంటల పునరుద్ధరణకు కావాల్సిన నిధులను ప్రభుత్వం కేటాయించి మూడు విడతల్లో పనులను పూర్తి చేసింది. దీంతో మహ్మాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తి పోథల పథకం (ఎంజీకేఎల్ఐ) ద్వారా రెండేళ్లుగా చెరువులు కుంటలను నింపుతున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సాగుకు నోచుకోని బీడు భూములను రైతులు సాగు చేస్తున్నారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో 50 నోటిఫైడ్ చెరువులకు గాను ఎంజీకేఎల్ఐ పథకం ద్వారా కోడేరు మండలంలో 5చెరువులు, కొల్లాపూర్ మండలంలో 11, పెద్దకొత్తపల్లి మండలంలో 12, పాన్‌గల్‌లో 10 చెరువులకు గాను సగం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి, మండలాల్లో జూరాల, భీమా ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా నీటితో నింపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 50 చెరువులకు గాను 36 చెరువులు 200 పైగా కుంటలను నీటితో నింపారు. నీళ్లు సమృద్ధిగా ఉండడంతో ఇప్పటికే రైతులు వేరుశనగ పంటలను సాగు చేశారు. ఎంజీకేఎల్ఐ, భీమా, జూరాల, కాలువలకు మోటార్లను అమర్చి నీటిని ఆరుతడి పంటలకు వాడుకుంటున్నారు. చెరువులు కుంటలకింద యాసంగి వరిపంటలు సాగు చేస్తున్నారు. ఆయకట్టు పొలాల్లో రైతులు వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. కొందరు రైతులు ట్రాక్టర్లు, మరి కొందరు ఎద్దుల గడెంతో కరిగెట్లు చేస్తున్నారు.


నాగులపల్లి నల్లా చెరువుకింద వరినాట్లు వేస్తున్న కూలీలు


నిడుకుండలా ఎత్తం పెద్దచెరువు



ఉప్పునుంతల వ్యవసాయ పొలాల మధ్య పరుగులు పెడుతున్న కృష్ణమ్మ

- ఊళ్ల నిండా ఉపాధి
- సాగునీరు తెచ్చిన భారీ మార్పు
- యాసంగిలో నిండుగా చెరువులు, కుంటలు
- స్వరాష్ట్రంలో తొలిసారి పొలాలకు మళ్లిన కృష్ణమ్మ
- పచ్చటి పొలాలతో కళ కళ లాడుతున్న గ్రామాలు
- పంట చేలమీద కొంగల గుంపుల సవ్వళ్లు
- హరిత విప్లవానికి కేరాఫ్‌గా నిలిచిన 'ఉప్పునుంతల'
- ఎంజీకేఎల్ ఐ నీళ్ల తో నిండిన 34 చెరువులు
- సంతోషంగా సాగు పనుల్లో రైతులు

కరువు నేలను.. ముద్దాడిన కృష్ణమ్మ

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: ప్రాంతంలో ఒకనాడు కనిపించిన పక్షులన్నీ మళ్లీ చేను చెలకలకు చేరుకుంటున్నాయి. చెరువు గట్లు, పంట పొలాల్లో కొంగల గుంపులు బారులు తీరి స్వాగతం పలుకుతున్నాయి. కరువుతో ఎండిన నేలమీద స్వరాష్ట్రంలో కృష్ణమ్మ నేలకు తాకింది. కృష్ణమ్మ సవ్వడితో పులకించిన కృష్ణమ్మ తరలిరావడంతో తిరిగి మునుపడి మాదిరిగా కప్పల బెకబెకలు మళ్లీ వినిపిస్తున్నాయి. గత వలస పాలనలో ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ తల్లి గోస తీసింది. వ్యవసాయం ఏడ్చింది. పొలాలు బీళ్లుగా మారాయి. కనీసం తాగేందుకు నీళ్లు దొరకని పరిస్థితి. చెరువులు నోరెళ్లబెట్టాయి. వానలు కురిసిన..వాగులు..వరదలు పారిన నిండుగా పోతున్న కృష్ణమ్మ తల్లి కరువు నేలకు చూసి కన్నీరు కర్చడమే తప్ప చుక్క నీటిని ఇవ్వలేని దౌర్భగ్యస్థితి. తెలంగాణలోని పల్లెల బతుకు మార్పు కోసమే తెలంగాణ ఆవిర్భవించింది.

ఉద్యమ పార్టీ తెలంగాణలో మొదటిసారి గద్దెనెక్కడం..సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో పల్లెల స్థితిగతులు మారుతున్నాయి. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు పారడంతో ఆకుపచ్చ విప్లవాన్ని పురుడుపోసుకున్నది. దీంతో వలస అచ్చంపేట ప్రాంతం దశ-దిశా మారుతున్నది. గతంలో లొట్టపీసుచెట్లు, కంపతారు చెట్లతో నిండి కరువు కాటకాల గుర్తు చేసే చెరువు ఆవరణ ఇప్పుడు మిషన్ కాకతీయ పరుగులు పెట్టడంతో చెరువుల వ్యవస్థలో కొత్త మార్పులు వచ్చాయి. చెరువులు, కుంటలు నిండడంతో ఊర్లు సందడిగా మారాయి. జనానికి చేతినిండా పని దొరికింది. కూలీలకు తీరక లేని సందర్భం. ఏవరు పోలాల్లో రైతులు బీజీగా కనిపిస్తున్నారు. పక్క మనిషితో మాట్లాడుకునే తీరిక లేకుండా పోయింది. ఎంజీకేఎల్ఐ నీళ్ల రాకతో పల్లెల స్థితిగతులు మారుతున్నాయి. సాగు నీరు వచ్చిన ప్రాంతాల్లో భారీ మార్పు కనిపిస్తోంది.

స్వరాష్ట్రంలో తొలిసారి పొలాలకు మళ్లిన కృష్ణమ్మ

ఉమ్మడి పాలనలో ఉనికి కోల్పోయిన ఎవుసం తెలంగాణ రాష్ట్రంలో పండుగలా మారింది. సాగుకు కేసీఆర్ సర్కారు సంపూర్ణ సహకారం అందిస్తోంది. రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. కాలువల ద్వారా నీళ్లు పారుతున్న పల్లెల్లో జనం సంబురంగా మురిసిపోతున్నారు. నీళ్ల రాకతో రైతుల ముఖాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. కర్షకుల కష్టాలు తెలిసిన రాష్ట్ర సర్కారు గత ప్రభుత్వాలకు భిన్నంగా మునుపెన్నడూ లేని విధంగా రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. దీంతో దుర్భిక్ష ప్రాంతాలకు సాగునీరు అందుతోంది.

దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న అచ్చంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు కృష్ణ జలాలు అందుతున్నాయి. ఇటీవల వర్షాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసిన ఈ ప్రాంతంలో తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో ఈ ప్రాంతాలోని చెరువుల్లోకి తగినంత నీరు చేరలేదు. అయితే ఎంజీకేఎల్ఐ కాలువల వల్ల గొలుసు కట్టు చెరువులు పూర్వవైభవం సంతరించుకోగా ఒకప్పుడు వెలవెలబోయిన ఆయకట్టు భూములు ఇప్పుడు ఆకుపచ్చగా మారాయి. యాసంగి సాగు జోరందుకుంది. తెలంగాణ సర్కారు వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుండడంతో పాటు కేఎల్ఐ రాకతో చెరువులు, కుంటలు నిండి భూగర్భజలాలు పెరిగి బోరు బావుల కింద యాసంగి పంట విస్తీర్ణం మరింత పెరిగింది. నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పండ్ల తోటలు, కూరగాయల సాగుపై దృష్టి పెట్టారు. చాలా ఏళ్ల తర్వాత రెండు పంటలు పండుతుండటంతో రైతన్నలు రెట్టింపు ఉత్సాహంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.




మూగజీవాల దాహం తీరుస్తూ..

34 చెరువులకు జలకళ

అచ్చంపేట నియోజకవర్గంలోని ఎంజీకేఎల్ఐ నీళ్లతో దాదాపు 34 చెరువులను నింపారు. చెరువులు నింపడంతో వాటికింద ఉన్న బోరు, బావులలో భూగర్భజలాలు పెరిగి ఆయకట్టు మరింత పెరిగింది. ఎంజికేఎల్ఐ నీళ్లతో చెరువులు నిండి కళకళలాడుతున్నాయి.

ఈసారి కరెంటు, నీళ్లకు ఢోకాలేదు



గతంలో ఎప్పుడు చూడలేదు. ఈసారి కరెంటుకు, నీళ్లకు ఢోకాలేదు. మేము మా ఊరికి చెందిన 15ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాను. నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కాలువ నీళ్లు తెచ్చి చెరువును నింపారు. దీంతో చెరువు కింద ఉన్న మొత్తం భూమిని దున్ని వరి వేస్తున్నాం. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. నీళ్లు తాగేందుకు కూడా ఢోకాలేదు. కేసీఆర్ సార్ బాగా చేసిండు.

– కృష్ణయ్య, రైతు, ఉప్పునుంతల

చెరువు నింపడంతో మా బోరు,బావి ఊటపట్టింది



మా ఊరి చెరువు కాలువ నీళ్లతో నింపారు. దీంతో మా పోలంలోని బోరు, బావి ఊటపట్టింది. వర్షాకాలం నీళ్లు లేకున్నవి. ఇప్పుడు నీళ్లు రావడంతో వరి వేసేందుకు సిద్ధం చేశాము. యాసంగిలో నీళ్లు ఇవ్వడం సంతోషంగా ఉంది. మాకు ఆరెకరాల పొలం ఉంది. కరెంటు ఫుల్లుగా ఉంది. చెరువులో నీళ్లంతకాలం మా పొలాలకు బోర్లు, బావికి ఇబ్బంది లేదు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మంచిగా చేస్తుంది. మాకైతే బాగుంది.

– కౌసల్య, మహిళారైతు, సదగోడు

ఉప్పునుంతలలో స్ప్రింక్లర్ల ద్వారా పల్లీ పంటను సాగు చేస్తున్న దృశ్యం



28వేల ఎకరాల్లో యాసంగి సాగు

ఎంజీకేఎల్ఐ కాలువలు, చెరువుల కింద నియోజకవర్గంలో దాదాపు 28వేల ఎకరాల భూమి యాసంగిలో సాగు అవుతుంది. నీళ్లు పారుతున్న ప్రాంతాలలో రైతులు ఎక్కడ చూసిన పనుల్లో నిమగ్నమై ఉన్నారు. యాసంగిలో వరి విస్తీర్ణం పెరిగింది. ఇప్పటికే కొందరు రైతులు నాట్లు పూర్తి చేయగా మరి కొన్ని చోట్ల నారుమళ్లు సిద్ధమవుతున్నాయి. ఎంజికేఎల్ఐ కాలువల ద్వారా కృష్ణా జలాలతో చెరువులను నింపడంతో రైతులు యాసంగిలో వేరుశనగా, వరి, కూరగాయల సాగుపై దృష్టిపెట్టారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి రైతులు రెండు పంటలు సాగు చేస్తుండగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఉప్పునుంతల మండలంలో పెనిమిళ్ల, గువ్వలోనిపల్లి, ఈరట్వానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులు మినహా మిగిలిన అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న, పెద్ద చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. దుందుభీ ద్వారా నీళ్లను పారించి డిండి రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపారు. డిండిని నింపి నీళ్లను కిందకు వదులుతున్నారు. దుందుభీ వాగు ఇరువైపులా బావులు, బోర్లలో భూగర్భజలాలు పెరగడంతో యాసింగి సాగు పెరిగింది. నీళ్లు పారిన గ్రామాల్లో తాగు, సాగు నీటి సమస్య లేకుండా పోయింది.

అచ్చంపేట నియోజకవర్గంలోని ఎంజీకేఎల్ ఐ నీళ్ల తో దాదాపు 34 చెరువులను నింపారు. చెరువు గ్రామాల వారీగా వివరాలు..

చెరువు	గ్రామం	మండలం
ఊరచెరువు	జిన్‌కుంట	బల్మూర్
జెల్కంచెరువు	కొండారెడ్డిపల్లి	బల్మూర్
పెద్ద చెరువు	తుమ్మెన్‌పేట	బల్మూర్
గుండ్లకుంట	కోమటికుంట	లింగాల
లింగారెడ్డికుంట	కోమటికుంట	లింగాల
సోమయ్య చెరువు	జినుగుపల్లి	లింగాల
పెద్ద చెరువు	శాయిన్‌పేట	లింగాల
దొర్లకుంట	శాయిన్‌పేట	లింగాల
రంగసముద్రం	అంబట్‌పల్లి	లింగాల
నల్ల చెరువు	అంబట్‌పల్లి	లింగాల
జంగల నర్సయ్యకుంట	అంబట్‌పల్లి	లింగాల
వడ్లోనికుంట	అంబట్‌పల్లి	లింగాల
పెద్దవాగు	అంబట్‌పల్లి	లింగాల
చికటి చెరువు	ధారారం	బల్మూర్
పెద్దకర్ణంకుంట	లింగాల	లింగాల
చిన్నకర్ణంకుంట	లింగాల	లింగాల
చింతల చెరువు	కొత్తకుంటపల్లి	లింగాల
శేషయ్యకుంట	కొత్తకుంటపల్లి	లింగాల
గుడ్డోని చెరువు	కొత్తకుంటపల్లి	లింగాల
రంగ సముద్రం	కొత్తకుంటపల్లి	లింగాల
ఊరచెరువు	మామిళ్లపల్లి	ఉప్పునుంతల
మాలకుంట	మామిళ్లపల్లి	ఉప్పునుంతల
మహాసముద్రం	ఉప్పునుంతల	ఉప్పునుంతల
ములగవాగు కత్వ	ఉప్పునుంతల	ఉప్పునుంతల
మర్యాద సముద్రం	గట్టుగాడిపల్లి	ఉప్పునుంతల
ఊరచెరువు	ఉప్పరిపల్లి	ఉప్పునుంతల
వెంకటేశ్వర్లు చెరువు	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
య్యవారికుంట	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
సాకలి మడుగు	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
గొల్లవాగు కత్వ	లక్ష్మాపూర్	ఉప్పునుంతల
పెద్ద చెరువు	రంగాపూర్	వంగూరు
తుమ్మలసముద్రం	కొనాపూర్	వంగూరు
పెద్దచెరువు	మిట్టసదగోడు	వంగూరు



ఎంజీకేఎల్ ఐ నీటితో కళ కళ లాడుతున్న ఘట్‌గాడ్‌పల్లి చెరువు

ఉప్పునుంతల: సదగోడులో వరినాట్లు వేస్తున్న కూలీలు



ఎత్తం పెద్ద చెరువుకింద వరి తుకం పనుల్లో కూలీలు



చెరువులకు.. జలకళ

- కృష్ణా జలాల రాకతో రైతుల సంబురం
- జోరుగా యాసంగి వరినాట్లు
- పొలం పనుల్లో అన్నదాతలు బిజీబిజీ
- కోనసీమను తలపిస్తున్న కొల్లాపూర్ ప్రాంతం



నీటితో కళకళలాడుతున్న నాగులపల్లి నల్లా చెరువు

ఒకప్పుడు గువ్వలు గుడ్లు పెట్టని బీడు పొలాలు నేడు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. 30 ఏళ్లుగా రైతుల వ్యవసాయ పొలాలకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఏళ్ల తరబడి బీళ్లుగా మారాయి. రైతులు జీవనోపాధి కరువై పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉండేది. ప్రభుత్వం చెరువులు, కుంటలకు మరమ్మతు చేపట్టి, ఎత్తిపోతల ద్వారా నీటిని నింపడంతో జలకళ సంతరించుకుంది.

- కోడేరు

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చెరువులు కుంటలే జీవనాధారమని గ్రహించింది. ఇందుకుగాను సీమాంధ్ర పాలనలో ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని చెరువులుకుంటలను మరమ్మతులు చేయడానికి సంకల్పించింది. వెంటనే మిషన్ కాకతీయ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొదలు పెట్టింది. ఈపథకంలో మూడు విడతల్లో చెరువులు కుంటల పునరుద్ధరణకు కావాల్సిన నిధులను ప్రభుత్వం కేటాయించి మూడు విడతల్లో పనులను పూర్తి చేసింది. దీంతో మహ్మాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోథల పథకం (ఎంజీకేఎల్ఐ) ద్వారా రెండేళ్లుగా చెరువులు కుంటలను నింపుతున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సాగుకు నోచుకోని బీడు భూములను రైతులు సాగు చేస్తున్నారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో 50 నోటిఫైడ్ చెరువులకు గాను ఎంజీకేఎల్ఐ పథకం ద్వారా కోడేరు మండలంలో 5చెరువులు, కొల్లాపూర్ మండలంలో 11, పెద్దకొత్తపల్లి మండలంలో 12, పాన్‌గల్‌లో 10 చెరువులకు గాను సగం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి, మండలాల్లో జూరాల, భీమా ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా నీటితో నింపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 50 చెరువులకు గాను 36 చెరువులు 200 పైగా కుంటలను నీటితో నింపారు. నీళ్లు సమృద్ధిగా ఉండడంతో ఇప్పటికే రైతులు వేరుశనగ పంటలను సాగు చేశారు. ఎంజీకేఎల్ఐ, భీమా, జూరాల, కాలువలకు మోటార్లను అమర్చి నీటిని ఆరుతడి పంటలకు వాడుకుంటున్నారు. చెరువులు కుంటలకింద యాసంగి వరిపంటలు సాగు చేస్తున్నారు. ఆయకట్టు పొలాల్లో రైతులు వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. కొందరు రైతులు ట్రాక్టర్లు, మరి కొందరు ఎద్దుల గడెంతో కరిగెట్లు చేస్తున్నారు.

నాగులపల్లి నల్లా చెరువుకింద వరినాట్లు వేస్తున్న కూలీలు



నిడుకుండలా ఎత్తం పెద్దచెరువు



ఉదా: $A = \{1, 2, 3, 4\}$, n = 3

A ఉపసమితుల సంఖ్య $= \{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $= \{\emptyset , \{1\}, \{2\},\{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\}$,

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

$A= \{2, 4, 6, 8\}$

$K= \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, ...\}$ – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, ...\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: $X =\{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. $K= \{x/x\varepsilon R, x^2 =1\}$

సి. $R= \{x/x\varepsilon N, x+1=2\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

$N =\{1,2,3,4, ...\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, ...\}$

$W = \{0, 1, 2, 3, ...\}$

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. $R= \{x/x \varepsilon N, x+2=2\}$

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. $R= \{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం $A = \{f, o, l, w\}$
- జాబితారూపం $B = \{w, o, l, f\}$
- జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

$E = \{a, e, i, o, u\}, F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$ అయితే n(A) =4

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ **అయితే n(A) =?**

సమాధానం: $K = \{1, 2, 3, 4\}$ = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. $V= \{X/X \varepsilon Q, 0<X<2\}$ అయితే n(V) =?

సమాధానం: $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. $B = \{X/X \varepsilon N, X+4 = 2\}$ అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 $N = \{1, 2, 3, ...\}$

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. $C = \{X/X \varepsilon W, X+4 = 4\}$ అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

$w = \{0, 1, 2, 3 ....\}$

n(c) = 1

3. $F = \{X/X \varepsilon IR, X2 = 1\}$ అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

$F = \{1, -1\}$

n(F) = 2

4. తుల్య సమితులు

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A∼B) తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$, $B = \{a,b,c,d\}$ అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా $B\subset A$

ఉదా:

1. $A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{2, 4, 6\}$ $B\subset A$ అవుతుంది.

2. $B = \{2, 4, 6\}$, $B = \{2, 4, 6\}$ $B\subset A$

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి. $A\subset A$ (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- $B\subset A$, $B\neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

$A = \{1, 2, 3, 4,5, 6\}$, $B = \{1, 3, 5\}$

$B\subset A$, $B\neq A$

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A\supset B$ అని రాస్తారు.

ఉదా:

1. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3\}$

$B\supset A$, $B\neq A$

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. $A\supset B$

2. $A = \{1, 2, 3, 4\}$, $B = \{1, 2, 3, 4\}$

$B\subset A$, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. $A\subset B$, $B\subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.

2. $A\subset B$, $B\subset C$ అయితే $A\subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$

నాగర్‌కర్నూల్

ntnews.com ntngkl.com

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెలకపల్లి : మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరికరాలు అమర్చడం తదితర కారణాల వల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తర్వాత యధావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన తెలిపారు. వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ



స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడూరు : మండలంలోని పాపగల్ గ్రామంలో గురువారం 75శాతం సబ్సిడీతో వచ్చిన స్ప్రింక్లర్లను సర్పంచ్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రైతులకు హర్టికల్చర్ అధికారి శివలీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో పెద్ద ఎత్తున రైతులకు 75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లు, డ్రిప్ సరఫరా చేస్తుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పొలాన్ని సాగు చేసుకోవచ్చన్నారు.

పశువులకు గాలికుంటు టీకాల పంపిణీ

తాడూరు : మండలంలోని గుట్టలపల్లి, గోవిందాయిపల్లి గ్రామాల్లోని పశువులకు బుధవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 291 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ నెల 29నుంచి జనవరి 13వ తేదీ వరకు ఈ టీకాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేష్, రమేష్, మధు, అసియాభేగం పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

తిమ్మాజిపేట : మండలంలో గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం మండలంలోని అమ్మపల్లి, బుద్దసముద్రంకాలనీ, మారేపల్లికాలనీలలో టీకాలు వేశారు. మూడు గ్రామాల్లో మొత్తం 256 పశువులు, గేదలకు టీకాలు వేశారు. ఇందులో పశువులు 88,గేదలు168 టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిణి శ్రావణి తెలిపారు. వ్యాధిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు, రవి, నరేష్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కాలిందిని

తెలకపల్లి : వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో కాలిందిని కోరారు. మండలంలోని వట్టిపల్లి, వట్టిపల్లితండాలో గురువారం ఎంపీడీవో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. అందుకు ఎస్‌బిఎం నుండి ఆర్థిక సాయం అందించబడుతుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అన్నారు. గతంలో నిర్మించినటువంటి పశువుల నీటి తొట్లు పరిశీలించారు. గుడుంబా విక్రయ దారులకు ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సాయం ద్వారా కొనుగోలు చేసిన గొర్రెలను ఆమె పరిశీలించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

శుద్ధజల యంత్రం వితరణ

తెలకపల్లి : మండలంలోని గడ్డంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగి రంగినేని నర్సింగరావు శుద్ధజల యంత్రాన్ని వితరణ చేశారు. దీంతో విద్యార్థులకు తాగునీటి సమస్య తీరుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులకు పెన్సిళ్లు, పెన్నులు, పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్‌శర్మ, ఉపాధ్యాయులు మధుసూదన్, ఎంఆర్‌సీ సిబ్బంది బాల్‌నర్సింహా, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు.. కృషి చేద్దాం

- నగర పంచాయతీ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి
- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కౌన్సిలర్లకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్ : నాగర్‌కర్నూల్ నగర పంచాయతీని స్వచ్ఛ కందనూలుగా తీర్చిదిద్ది స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికయ్యేందుకు కృషి చేద్దామని నగర పంచాయతీ కమిషనర్ జయంత్‌కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికైన సందర్భంగా కౌన్సిలర్లకు, పట్టణంలోని మద్యం దుకాణాల యజమానులు, వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం తడి చెత్తతో పట్టణ శివారులోని చెరువు శిఖం భూమిలో కంపోస్టు ఎరువు తయారు చేసే విధానాన్ని వివరిస్తూ ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ఈ నెలలో వచ్చే ఢిల్లీ బృందాన్ని సంతృప్తి పరిచినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుంచి పారిశుద్ధ్యం కార్యక్రమానికి అధికంగా నిధులు వచ్చే అవకాశం వుందన్నారు. తద్వారా నాగర్‌కర్నూల్ పట్టణానికి జాతీయ గుర్తింపు లభిస్తుందన్నారు. అదే విధంగా పట్టణంలో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్యం దుకాణాదారులు, వ్యాపారులు, హోటళ్ళు, స్కూల్స్, కాలేజీలు, కళ్యాణ మండపాలు, ఇళ్ళ యజమానులు సైతం తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేసేందుకు సహకరించాలని కోరారు. నగర పంచాయతీ ఛైర్మన్ వంగా మోహన్‌గౌడ్ మాట్లాడుతూ నగర పంచాయతీలో సిబ్బంది కొరత వున్నదని వెంటనే తీర్చి పట్టణంలో పారిశుద్ధ్యం కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. నగరంలో కౌన్సిలర్లు ఏదైనా పనిమీద ఫోన్ చేస్తే సిబ్బంది స్పందించడం లేదనే కౌన్సిలర్ల ఆరోపణపై కమిషనర్ స్పందించారు. కౌన్సిలర్లు ఎలాంటి విషయంలో ఫోన్ చేసినా నగర సిబ్బంది స్పందించాలని, ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయకుండా పెట్టుకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం తడి చెత్తతో కంపోస్టు ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. నగర సిబ్బందికి కంపోస్టు ఎరువు తయారీకి సంబంధించిన పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలిమె సత్యం, హబీబ్, పద్మమ్మ, కల్పన, లావణ్య, మేనేజర్ బస్వరాజు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఎంజేఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

తెలకపల్లి : ఎంజేఆర్ ట్రస్ట్ సేవలు ఎంతో ప్రశంసనీయమని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రావు, సర్పంచ్ నిర్మల లక్ష్మారెడ్డి అన్నారు. మం డల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 6వ తేదీన గ్రామస్థాయిలోను, 8వ తేదీన మండల స్థాయిలో ముగ్గుల పో టీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు. ఇక్కడ గెలుపొందిన వారికి జి ల్లా కేంద్రంలో 12వ తేదీన జరిగే తాలూకా స్థాయి ముగ్గుల పో టీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇ దిలా ఉండగా 10,11,12 తే దీల్లో నాగర్‌కర్నూల్‌లో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించ బ డతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న యువకులు తెలకపల్లి టీఆర్ఎస్ కార్యాలయంలో ధృవపత్రాలను పొందవచ్చునని సూచించారు. ప్రజాసేవలో స్వచ్ఛందంగా పాలు పంచుకున్న ఎంజేఆర్ ట్రస్ట్ సేవలను ఎ ప్పటికీ మరువలేమన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కృష్ణ, మహిళా అధ్యక్షురాలు విజయల క్ష్మి, జాగృతి నాయకురాళ్లు నర్మద, టీఆర్ఎస్ నాయకులు శివకృష్ణ, రాములు, కిషోర్, భరత్ తదిత రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రావు

సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

నాగర్‌కర్నూల్ రూరల్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన పేద బేడ బుడగ జంగాలకు అందేలా చూడాలని బేడ బుడగజంగాల నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మధుసుదన్‌నాయక్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 15వేల మంది బేడ బుడగ జంగాల ప్రజలు ఉన్నారన్నారు. ఎస్సీ కులాల్లోని 59 కులాల్లో బేడ బుడగజంగం ఒకటి అని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా రాజ్యాంగం ప్రకారం వచ్చే హక్కులు, రిజర్వేషన్లు తమ దరికి చేరలేదన్నారు. ఇకనైనా తమకున్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి, శ్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం, సంఘం భవనానికి స్థలం కేటాయించాలన్నారు. ప్రత్యేక ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్, జిల్లా కార్యదర్శి గోపాల్, తాలుకా అధ్యక్షుడు వెంకటయ్య, రాములు, జమ్మన్న పాల్గొన్నారు.



డీఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయం సిబ్బంది, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వసతి గృహాల సంక్షేమ అధికారులు గురువారం జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఇన్‌చార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మధుసుదన్ నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ మొహమ్మద్ సబీల్, వసతిగృహ సంక్షేమ అధికారులు దీప, రామస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు.. అనుమతి పొందాలి

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు 2018-19 సంవత్సరానికి గాను కళాశాలల అనుమతి కోసం రెన్యూవల్ అఫిలియేషన్లను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా నోడల్ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కళాశాల అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 11వ తేదీలోగా అనుమతి దరఖాస్తు చేసుకొని ఒక హార్డ్ కాపీని నోడల్ అధికారికి ఇవ్వాలన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30		శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15		కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సహస్ర కళశాభిషేకం

బిజినేపల్లి : ఈనెల 19నుంచి 21వరకు పాలెం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించే సహస్ర కళశాభిషేకంపై గురువారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఇక్కడ నిర్వహించే కార్యక్రమాలపై గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్సింహస్వామి, శ్రీనివాస్‌గౌడ్, వెంగల్‌రావు, గోపాల్‌రావు, గ్రామస్తులు ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఈడీ

బిజినేపల్లి : మండలంలోని లింగసానిపల్లి యూపీఎస్ పాఠశాలను గురువారం రాష్ట్ర మానిటరింగ్ అధికారులు, ఈడీ మదుసూధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మానిటరింగ్‌లో భాగంగా త్రీఆర్‌ఎస్, పుస్తకాల బరువు, సీసీఈ తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. సామార్థ్యాలు చేరుకోలేని పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రఘునందన్, కిషన్‌రావు, సుమతి, చలపతిరావు, శ్రీవాణి, రామకృష్ణ ఉన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- **ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్**

బిజినేపల్లి : పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సూపర్‌వైజర్లకు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా యాక్షన్ ప్లాన్‌తో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సర్వే చేసి పిల్లల వివరాలు సేకరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాఘువేంద్ర, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, రవిశంకర్, సాయినాథ్‌రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాసులు, కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

హత్యాయత్నం ఘటనలో ఏడేళ్ల జైలు శిక్ష

- **రూ.5వేల చొప్పున జరిమానా**

నాగర్‌కర్నూల్ క్రైం : పొలం తగాదా విషయంలో ఓ వ్యక్తిపై దాడిచేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటనలో ఇద్దరు నిందితులకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌రెడ్డి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5వేల చొప్పున జరిమానా విధించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలుకు చెందిన మార్క వెంకటస్వామి, మార్క రామకృష్ణ 2013లో అదే గ్రామానికి చెందిన చింతకుంట శేఖర్‌ను పొలం తగాదా విషయమై ఘర్షణపడి ఎద్దుల బండి గడగోయతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయమై అప్పటి పెద్దకొత్తపల్లి ఎస్ఐ దశరథం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి పూర్తి వివరాలతో కోర్టులో సమర్పించారు. ఈ మేరకు గురువారం వారికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్మూర్తి 32మంది సాక్షులను ప్రవేశపెట్టి హత్యాయత్నం కేసును నిరూపించడంతో జడ్జి శ్రీనివాస్‌రెడ్డి నిందితులైన మార్క వెంకటస్వామి, మార్క రామకృష్ణకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5వేల చొప్పున జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పినట్లు కోర్టు కానిస్టేబుల్ నాయక్ తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని.. పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి



తెలకపల్లి : మండలంలోని తాళ్లపల్లికి చెందిన మృతుడు పర్వతాలు కుటుంబాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పరామర్శించారు. గత నెల 31న రోడ్డు ప్రమాదానికి గురై పర్వతాలు మృతి చెందగా.. గురువారం ఎమ్మెల్యే మర్రి మృతుడు పర్వతాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు హన్మంత్‌రావు, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పర్వతాలు, రాములు, టీఆర్‌ఎస్ నాయకులు రాజురెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యా ప్రేరణ సదస్సుకు ఏర్పాట్లు పూర్తి

- నేడు కొల్లాపూర్‌లో.. విద్యా ప్రేరణ సదస్సు
- 4వేల మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం
- ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి
- పర్యవేక్షణకు ఆరు కమిటీలు
- సబ్జెక్ట్‌లో నైపుణ్యత పెంపొందించడమే లక్ష్యం
- మంత్రి జూపల్లితో చొరవతో ఏర్పాట్లు



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



సదస్సు నిర్వాహణ కోసం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కొల్లాపూర్‌టౌన్ : శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో పెద్ద ఎత్తున విద్యా ప్రేరణ సదస్సు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఉదయం అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై సదస్సు నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. సదస్సులో నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లితో పాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్, డీఈవో జనార్దన్ రావు, ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్‌లు పాల్గొంటారు. కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు మొత్తం 4వేల మంది ఈ సదస్సులో పాల్గొననున్నారు. కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల్లోని 32 పాఠశాలలు, కళాశాలల విదార్థులను సదస్సుకు తరలించేందుకు ప్రైవేట్ బస్సులను సమకూర్చారు. సదస్సు నిర్వాహణకు ప్రచార చైతన్య పరిచే, ఆహార,సామాజిక సరఫరా, క్రమ శిక్షణ కమిటీ, రవాణా పర్యవేక్షణ కమిటీలకు బాధ్యులుగా ఉపాధ్యాయులను నియమించారు. ప్రతి పాఠశాల, కళాశాల నుంచి సంస్థల బాధ్యులు, ఒక్కో ఉపాధ్యాయుడు విధిగా పాల్గొనాలని మంత్రి జూపల్లి ఆదేశాలు ఇచ్చారు. ఈ సదస్సులో పాల్గొనే విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షినరి, ఇంగ్లీష్ మ్యాగ్జిన్స్ ఇవ్వనున్నట్లు నిర్వాహణ కమిటీ తెలిపింది. అయితే రాజబంగ్లా ముందు సదస్సు నిర్వాహణకు వేదిక, సదస్సు ప్రాంగణాన్ని నిర్మించారు. రాజబంగ్లా ఆవరణలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలను కమిటీ బాధ్యులతో పాటు టీఆర్‌ఎస్ యువ నాయకులు సిబ్బేది నర్సింహారావు, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖరాచారి, నాయకులు రెడ్డి సత్యం, వెంకటేష్ యాదవ్, సందీప్‌ల బృందం గురువారం సాయంత్రం పర్యవేక్షించింది.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : స్వామివివేకానంద సేవా సమితి కొల్లాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 9,10,11,12 తేదీలలో ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు స్థానిక స్టేడియం గ్రౌండ్‌లో జరుగనున్నాయి. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్లను గురువారం నిర్వాహకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రఘువర్ధన్‌రెడ్డి, మేకలశ్రీనివాస్‌యాదవ్, శేఖర్‌గౌడ్, పల్లెసోమన్‌గౌడ్, సారంగి వెంకటేష్, ధనుంజయగౌడ్, వెంకటస్వామి, జాం పెద్దయ్య, రామకృష్ణ గౌడ్, కాడంశ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ డీటీఎఫ్ దాడి

- 23 కిలోల క్లోరోహైడ్రిక్ పట్టివేత

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పెంట్లవెల్లి మండలం వేంకల్ గ్రామంలో విష్ణుగౌడ్ ఇంటిపై నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ పరమేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇంట్లో అక్రమంగా నిల్వ చేసుకున్న క్లోరో హైడ్రిట్‌ను స్వాధీనం చేసుకొని విష్ణుగౌడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు డీటీఎఫ్ సీఐ తెలిపారు. తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. పట్టుబడిన వాటిని కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. క్లోరల్ హైడ్రిట్ కల్లును కల్తీ చేయడానికి వినియోగిస్తారని, కల్తీకల్లు తయారు చేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



పట్టుబడిన క్లోరల్ హైడ్రిట్ నింధితుడు విష్ణుగౌడ్‌తో డీటీఎఫ్ సిబ్బంది

పోలీసులు అంకితభావంతో పనిచేయాలి

చారకొండ : పోలీసులు అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. స్టేషన్ మౌలిక వసతులగూర్చి ఎస్ఐ పోచయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఎల్‌సీ నాయక్, సీఐ గిరికుమార్ కల్కోట ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

పేదవారికి చేయూతనివ్వాలి : మర్రి జమున



టీఆర్‌టీ అభ్యర్థులకు పుస్తకాలు అందజేస్తున్న మర్రి జమున, జక్కా

బిజినేపల్లి : ప్రతి ఒక్కరూ పేద వారికి చేయూతనివ్వాలని ఎమ్మెల్యే సతిమణి మర్రి జమున అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న టీఆర్‌టీ కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా 400ల మందికి టీఆర్‌టీ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేదవారికి సేవచేసే ఉద్దేశంతోనే ఎంజేఆర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో తెలకపల్లి మండలంలో కూడా ఎస్ఐ, కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో కూడా విద్యార్థులు ఫలితాలు రాబట్టడం జరిగిందని, మీరు కూడా డీఎస్సీలో మంచి మెరిట్‌ను సాధించి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం టీఆర్‌టీ అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, ప్రిన్సిపాల్ రాజేందర్‌సింగ్, సర్పంచ్ సుమలత, ఎంపీటీసీ సరస్వతమ్మ, ఎంపీపీ జయలక్ష్మి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, తిరుపతిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలో..

ఉత్తమ సేవలకు పురస్కారం

నాగర్‌కర్నూల్ క్రైం: నాగర్‌కర్నూల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలో ఉత్తమ పనితీరును కనబరిచిన అచ్చంపేట ఎక్సైజ్ ఎస్ఐ నిజామోద్దీన్, కల్వకుర్తి స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ జనార్దన్‌రెడ్డిలు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నట్లు నాగర్‌కర్నూల్ ప్రొహిబీషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి గంగారాం తెలిపారు.





అకున్ సబర్వాల్ ద్వారా పురస్కారాన్ని అందుకుంటున్న అచ్చంపేట ఎక్సైజ్ ఎస్ఐ నిజామోద్దీన్, కల్వకుర్తి కానిస్టేబుల్ జనార్దన్‌రెడ్డి


వేరుశనగ పంట

చేను-చెలక

మెలకువలు పాటిస్తేనే..

అధిక దిగుబడులు

- వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను సాగు చేసుకోవాలి..
- పాలమూరు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రామకృష్ణబాబు

నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నేలలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు యాసంగి పంటలకు అనుకూలంగా ఉన్నాయి.. ప్రాజెక్టుల కింద, చెరువు కుంటలు, బోరుబావుల కింద అక్కడక్కడ వరి పంటను సాగు చేశారు. ఈ పంటతోపాటు వేరుశనగ, టమాట, బెండ, బీర, కాకర వంటి కూరగాయల పంటను బోరుబావుల కింద సాగు చేశారు. అయితే అధిక దిగుబడుల కోసం తగిన మెలకువలు పాటించాలని జిల్లా కేంద్రంలోని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త రామకృష్ణబాబు తెలిపారు.

వేరుశనగ సాగులో..

జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగైంది. ప్రస్తుతం కాత దశలో ఉంది. ఈ పంటకు ఆకుముడత, పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చపురుగు అధికంగా కనిపిస్తుంది.

ఆకు ముడత తెగులు : వేరుశనగ పంట సాగు చేసిన 15 రోజుల నుండే ఆకు ముడత తెగులు కనిపిస్తుంది. ఆకులపై గోదుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకుమచ్చ రంగులో నల్లని తల కల్గిన పిల్ల పురుగులు ఉంటాయి. 2,3 ఆకులను కలిపి వాటిలో ఉండి పచ్చదనాన్ని తినడం వల్ల ఆకులు ఎండి, కాలినట్లు కనబడతాయి. దీనినే రైతులు అగ్గి తెగులు కూడా అంటారు. నివారణకు క్వినాల్ ఫాస్ 2.0 లేదా మోనో్క్రోటోపాస్ 1.6 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.


పొగాకు లద్దె పురుగు : తల్లి రెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన గుంపుగా గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులుగా చేరి ఆకు పత్రహరితాన్ని గోకి తింటాయి. ఆకు జల్లెడగా మారుతుంది. రాత్రి పూట మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినేస్తాయి. పగటివేళ ఈ పురుగు నేలలో దాగి ఉంటుంది. నివారణకు నివారణకు క్వినాల్ ఫాస్ 2.మి.లీ, లేదా మోనో్క్రోటాఫాస్1.6 మి.లీ. లేదా వేప నూనె 5 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

టమాట సాగులో..

జిల్లాలో టమాట సాగు పెరిగింది. ఈ తోటకు ఎక్కువగా ఆకు ముడత తెగులు సోకుతుంది. ఈ తెగులు సోకితే దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉంది. మొక్కల ఆకులు, కాండం, కాయమీడ గోదుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేణా ఆకులు మాడిపోతాయి. నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాప్టాన్ లేదా మాంకోజెబ్ కలిపి 15 రోజలు వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. వడ తెగులు ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు పసుపు రంగుకు మారి, వాడిపోయి మొక్క చనిపోతుంది.

కాయ తొలుచు పురుగు : ప్రస్తుతం వేరుశనగలో, టమాట, బెండ, వంటి తోటలో కాయతొలుచు పురుగు అధికంగా కనిపిస్తుంది. ఇది లేత ఆకులను కొమ్మలను తినేస్తుంది. కోత దశలో కాయలకు తొలిచి నాశనం చేస్తుంది. దీని నివారణకు ఎర పంటలను వేయాలి. ఒక వరుస బంతి మొక్కలను టమాట నారుకంటే 20 రోజుల ముందు వేయాలి. ఎకరాకు నాలుగు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలి. అధికంగా కనిపిస్తే లీటర్ నీటికి క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

పచ్చదోమ : ఆకుల అడుగు భాగం నుంచి పచ్చదోమ రసాన్ని పీల్చిడం వల్ల ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి క్రమేపి ఆకు ఎర్రబడి ముడుచుకుంటుంది. నివారణకు డైమిథోయెట్ 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.


జిల్లాలో వరి తుకం పనుల్లో కూలీలు


సాగైన టమాట తోట

వరి సాగులో..

జిల్లాలో యాసంగిలో అధికంగా వరి పంటను సాగు చేసే అవకాశం ఉంది. ఈ పంటకు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉంది. ముందుగానే రైతులు పంటను కాపాడేందుకు నాటే సమయంలో నారు కొనలు తుంచి నాటు కుంటే కాండం తొలుచు పురుగు గుడ్లను అరికట్టవచ్చు. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు పిచికారి చేయాలి. పై పంటలకు సస్యరక్షణ చర్యలు పాటిస్తేనే దిగుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉంది.

రాష్ట్రాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- యువతకు చేయూతనందిస్తాం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


టీఆర్‌ఎస్ చేరిన యువకులకు కండువాలు వేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా టీఆర్‌ఎస్ నేత శశివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాతో పాటు చిట్యాల, పెద్దమందడి మండలం జంగమాయపల్లి, బలిజపల్లి గ్రామాలకు చెందిన చంద్రశేఖర్, జనార్దన్, సురేష్, భాను, కిట్టు, గణేష్, రవితో పాటు 60 మంది యువకులు వివిధ పార్టీల నుంచి నిరంజన్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్ చేరారు. పార్టీలో చేరిన వారిని నిరంజన్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చేయూత కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో సాగునీటి కల్పనతోపాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మున్ముందు వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ప్రతి పల్లెకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే తన ముందున్న లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, కౌన్సిలర్లు గట్టు యాదవ్, వాకిటీ శ్రీధర్, నారాయణనాయక్, యోగనందరెడ్డి పాల్గొన్నారు.



మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఖానాపూర్ గ్రామ నేతలు

టీఆర్‌ఎస్‌లో చేరికలు

జడ్చర్ల, నమస్తే తెలంగాణ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నాయకులు టీఆర్‌ఎస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామానికి చెందిన యాదయ్యతో పాటు శ్రీను మరో పది మంది టీడీపీ నేతలు టీఆర్‌ఎస్‌లో చేశారు. అలాగే బాలానగర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీల సీనియర్ నేతలు మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లులపై ఐటీ దాడులు

గద్వాల, నమస్తే తెలంగాణ : జిల్లాలోని జిన్నింగ్ మిల్లులపై ఐటీ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. అధికారులు ఆరు బృందాలుగా ఏర్పడి జిల్లా కేంద్రంతో పాటు అయిజలో ఉన్న మిల్లులపై ఏకకాలంలో దాడులు చేశారు. దీంతో నిర్వాహకులు హడలెత్తిపోయారు. ఆయా మిల్లుల యజమానులను అధికారులు మిల్లులు, ఇళ్ల వద్దకు తీసుకెళ్లడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న మరి కొందరు నిర్వాహకులు రికార్డులు మూట కట్టుకుని మిల్లులకు, ఇళ్లకు, పరిశ్రమలకు తాళాలు వేసి రహస్య ప్రాంతాలకు వెళ్లిపోయారు. జిల్లాలో కొంత కాలంగా వ్యాపారులు కోట్లలో వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నా ప్రభుత్వానికి పన్నులు చెల్లించడం లేదు. దీంతో పాటు తప్పుడు రికార్డులు, లెక్కలు చూపిస్తూ పన్నులు ఎగవేస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఐటీ అధికారి సత్యనారాయణ బృందం ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేశారు. జిన్నింగ్ మిల్లులో తనిఖీ చేసే విషయంలో ఎవరికి అనుమతి ఇవ్వకపోవడంతో పాటు వారు ఏ రకమైనా విచారణ చేస్తున్నారో చెప్పడానికి ఇష్టపడలేదు. దీనికితోడు అధికారులను పాత్రికేయులు తనిఖీ విషయంపై ఆరా తీయగా సాధరణ తనిఖీలో భాగమేనని చెప్పారు.


అయిజలోని మిల్లులపై దాడులు నిర్వహిస్తున్న ఐటీ అధికారులు

మార్చి వరకు.. నీటి విడుదల

- ఎంజీకేఎల్ఐ ద్వారా మూడో లిఫ్టు నుంచి లక్ష ఎకరాలకు సాగునీరు
- బ్రాంచి కాలువ బ్యాంకింగ్ ఎత్తు పెంచాలి
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్ఈ భద్రయ్యకు ఆదేశించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువను పరిశీలించిన మంత్రి



ఎస్ఈ భద్రయ్యతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి

కోడేరు : ఎంజీకేఎల్ఐ ద్వారా వచ్చే మార్చి నెలాఖరు వరకు రైతుల పొలాలకు సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగుతందని, రైతులెవరూ ఎలాంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని పసుపుల గ్రామ శివారులో ఉన్న ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఇక్కడి నుంచి సుమారు 120 కిలోమీటర్ల పొడవునా పాన్‌గల్ మండలం వరకు ఉన్న బ్రాంచి కాలువ ద్వారా చివరి గ్రామాలైన పాన్‌గల్ మండలంలోకి నీళ్లు సక్రమంగా రావటం లేదని ఆ మండలానికి చెందిన నాయకులు రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి గురువారం కోడేరు మండలం పసుపుల బ్రాంచి కాలువ వద్దకు చేరుకున్నారు. అక్కడ సిబ్బందితో బ్రాంచి కాలువ గేట్లను పైకి ఎత్తించారు. దీంతో నీళ్లు పరుగుపరుగునా బ్రాంచి కాలువ వెంట పరుగెత్తాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఈ యాసంగిలో రైతుల సాగు చేసుకున్న పంటలకు మార్చి నెలాఖరు వరకు నీటి సరఫరా జరిపే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు. ఎంజీకేఎల్ఐ మూడో లిఫ్టు ద్వారా లక్ష ఎకరాలకు నీళ్లు అందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎంజీకేఎల్ఐ ఎస్ఈ భద్రయ్యను ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే పసుపుల బ్రాంచి కాలువ బ్యాంకింగ్‌ను ఎత్తు పెంచాలని గేట్లు ఎత్తివేసి కాలువ ద్వారా ఎన్ని నీళ్లు ప్రవహిస్తాయో అన్ని నీళ్లు వెళ్లే విధంగా చూడాలన్నారు. బ్యాంకింగ్ ఎత్తు 2అడుగులు, వెడల్పు 5అడుగులు, పెంచాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. తీగలపల్లి జనుంపల్లి గ్రామాల పొలాలకు నీళ్లు రావటం లేదని ఆయా గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, నాగశేషయ్య ఇతర రైతులు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకు వచ్చారు. అన్ని గ్రామాలకు నీళ్లు అందించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ రాంమోహన్‌రావు, జడ్పీటీసీ బస్తీరాంనాయక్, మాజీ సర్పంచులు మల్లయ్య, ఆంజనేయులు, నాయకులు యుగేందర్, గోపాల్‌రావు, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు ఉన్నారు.



ఎంజీకేఎల్ఐ కాలువ వెంట పర్యటిస్తున్న మంత్రి జూపల్లి

టీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- తాడూరులో ఎమ్మెల్యే మర్రి సమక్షంలో 200 మంది చేరిక
- ఎమ్మెల్యే గువ్వల, ఎమ్మెల్సీ కశిరెడ్డిల సమక్షంలో హైదరాబాద్‌లో చారకొండ, వెల్దండ, మాడ్గుల నుంచి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నేతల చేరికలు

తాడూరు : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. తాడూరు మండలంలలోని ఐతోల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పెద్ద ఎత్తున చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికలకు ముందు మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ వరుసగా నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తున్నారన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా, వచ్చే ఏప్రిల్ నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ నేతలు సింగిరెడ్డి నర్సింహారెడ్డి, జయంత్‌రెడ్డితో పాటు గ్రామానికి చెందిన 200 మందికి పైగా కార్యకర్తలు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సమద్, పరందాముగౌడ్, బాల్‌రెడ్డి, అనంతగౌడ్, గోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, భీంరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, యాట రమేష్, వెంకట్‌రెడ్డి, ఎంపీపీ సుధారాణి, జడ్పీటీసీ మణెమ్మ, భీంరెడ్డి, వెంకట్రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మశన్న, యాట కృష్ణయ్య, మల్లయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటయ్యతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో..

చారకొండ : మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు బొడ్డు కృష్ణ, మెరుగు వెంకటయ్య, ముత్యాలు, పుల్లయ్య, కృష్ణయ్యతో పాటు 10 మంది కార్యకర్తలు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తుర్కపల్లి సర్పంచ్ రాంకొండ, ఉపసర్పంచ్ శ్రీను, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, గ్రామాధ్యక్షుడు సలీం, మల్లయ్య, వెంకటయ్య, జగన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కశిరెడ్డి సమక్షంలో..

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ. టీడీపీకి చెందిన దాదాపు 200 మంది నాయకులు, కార్యకర్తలు, మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి, నాగిళ్ళ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీకి చెందిన మరో 200 మంది నాయకులు, కార్యకర్తలు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్సీ కశిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెల్దండ ఎంపీపీ రాజశేఖర్, టీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్, విజయ్‌గౌడ్, అనిల్‌కుమార్,హన్మానాయక్, హరి కిషన్,సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు

జాతీయ ఓటరు దినోత్సవాన్ని.. విజయవంతం చేయాలి

- కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్ టౌన్ : ఈ నెల 25న నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్లు, బీఎల్‌వోలు ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న మండల కేంద్రాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయాలని సూచించారు. 25న బీఎల్‌వోలు పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో వుండి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. మిలీనియం ఓటర్లు 01.01.2000 పుట్టిన వారిని గుర్తించి 18 ఏళ్లు నిండుతున్న సందర్భంగా వారిని సత్కరించాలన్నారు. ఈ నెల 18న నియోజకవర్గ స్థాయిలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయి పోటీలను ఈ నెల 21న నిర్వహించాలన్నారు. జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు వాటిపై పర్యవేక్షణ కొనసాగిస్తారన్నారు. 25న నాగర్‌కర్నూల్ పట్టణంలో సాయి గార్డెన్స్‌లో నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ఆర్డీవో, డీఈవో, మున్సిపల్ కమిషనర్, డీపీఆర్‌వోలు పర్యమవేక్షించనున్నట్లు తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.